జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శుక్రవారం 3 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 70 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528



## యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌ల దోపిడీలతో ప్రజలు విసిగిపోయారు

- "ఈ ఎన్నికల్లో బీజేపీ- ఎన్‌డీఏకు మద్దతు పెరుగుతోంది
- ఈసారి కేరళలో కొత్త ప్రభుత్వం
- ఈ సారి కేరళ కేవలం కొత్త ప్రభుత్వాన్నే కాకుండా, కొత్త వ్యవస్థను కూడా ఎన్నుకుంటోంది
- ఒక గొప్ప ఆటగాడు తన జట్టుకు అత్యంత అవసరమైనప్పుడు ఎల్లప్పుడూ రాణిస్తాడు

# చరిత్రలో మరో కీలక ఘట్టం



- అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- మూజువాణి ఓటుతో బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- ఇప్పటికే అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారనున్న అమరావతి బిల్లు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతికి చట్టబద్ధత దిశగా కీలక ఘట్టం పూర్తయింది. లోక్‌సభలో ఆమోదం పొందిన బిల్లుకు రాజ్యసభ కూడా పచ్చజెండా ఊపింది. రాజ్యసభలో బిల్లుపై జరిగిన చర్చలో అమరావతికి తిరుగులేని మద్దతు దక్కింది. బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ బిల్లును కేంద్రమంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. సభ్యుల సమ్మతితో రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ బిల్లుపై చర్చకు ఆమోదం తెలిపారు. అమరావతికి - మిగతా3లో



## డీఎంకే, బీజేపీలు ఒకటే

- కరూర్ తొక్కిసలాట, జననాయగన్ విడుదల విషయంలో కుట్ర
- నామినేషన్‌కు ముందు రోడ్ షో నిర్వహించిన విజయ్
- వచ్చే ఎన్నికల్లో డీఎంకే, టీవీకే మధ్యే ప్రధాన పోటీ అని వ్యాఖ్య

# పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి

- ఇంజినీర్లను సన్మానించి స్వీట్లు పంచిన మంత్రి నిమ్మల
- పోలవరం ప్రాజెక్టు కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి
- పోలవరం ప్రాజెక్టు పరిశీలించిన గవర్నర్ అబ్దుల్ నజీర్



**పోలవరం**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధుల సమస్య లేదని నిర్మాణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పోలవరం ప్రాజెక్టు సందర్శన నేపథ్యంలో ప్రాజెక్టు పనుల పరిశీలనకు వచ్చిన నిమ్మల గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేసుకుంటూ ప్రాజెక్టు పనులు కొలిక్కి తెస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎంత ముఖ్యమో నిర్వాసితులు అంతే ముఖ్యమన్న - మిగతా3లో



## న్యాయాధికారులనే నిర్బంధిస్తారా?

- బంగాల్ ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- న్యాయాధికారులను నిర్బంధించిన ఘటనపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- దీనిపై వివరణ ఇవ్వాలంటూ హోంశాఖ కార్యదర్శి, డీజీపీకి నోటీసులు జారీ!

## ఇరాన్ సహా అన్ని దేశాలతో టచ్‌లోనే



- హర్మూజ్‌పై యూకే చర్చలు.. భారత్‌కు ఆహ్వానం
- స్వేచ్ఛాయుత, సురక్షిత హర్మూజ్‌ను కోరుకుంటున్నాం
- ఐరాసలో బహ్రెయిన్ తీర్మానంపై భారత్ కీలక స్పందన
- ఇరాన్‌లోని 204 మంది భారతీయులను కాపాడాం
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్



## దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంత బిశ్వశర్మ

- ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో కలిసి అసోం సీఎం ల్యాండ్ ఏటీఎంను నడుపుతున్నారు
- పేదల భూములు లాక్కొని కార్పోరేట్లకు కట్టబెడుతున్నారు
- కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ

# అమరావతి బిల్లు విజయం రైతులదే

- 1,600 రోజులకు పైగా పోరాడారు
- రెండేళ్లలో అమరావతి ఫేజ్ -1 పనులు పూర్తవుతాయని స్పష్టం
- చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ధన్యవాదాలు తెలిపిన లోకేశ్
- "అమరావతిలో రూ.50 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి
- ఒక రాష్ట్రం, ఒక రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం



**అమరావతి**

రెండేళ్లలో అమరావతి ఫేజ్ -1 పనులు పూర్తవుతాయని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాజ్యసభలో రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్ గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మండిపడ్డారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని మంత్రి అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామన్నారు. రెండేళ్లలో ఫేజ్-1 పనులు పూర్తి చేస్తామని తేల్చి చెప్పారు. కేంద్రం నుంచి ఇప్పటికే 18 వేల కోట్ల సాయం అందిందన్నారు. మూడు ఆర్థిక ప్రాంతాలుగా, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పారని - మిగతా3లో

## 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- నియోజకవర్గ పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుపై చర్చ
- ఏప్రిల్ 16 నుంచి 18 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- నియోజకవర్గ పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుపై చర్చ





## రక్షణ ఎగుమతుల్లో భారత్ రికార్డు

- 2025-26లో రూ.38,424 కోట్ల విలువైన ఉత్పత్తులు సరఫరా
- రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ సరికొత్త మైలురాయి
- ప్రపంచానికి ఆయుధాలను సరఫరా చేసే కీలక దేశంగా ఇండియా

# ప్రధానిని కలిసిన మంత్రి లోకేశ్, ఎంపీలు

- లోకేశ్‌కు 'కంగ్రాట్స్' చెప్పిన మోదీ
- ప్రధాని మోదీతో మంత్రి లోకేశ్, కూటమి ఎంపీల భేటీ
- బిల్లు ఆమోదంపై ప్రధానికి ధన్యవాదాలు తెలిపిన లోకేశ్
- మంగళగిరి శాలువాతో ప్రధానిని సత్కరించిన లోకేశ్



అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించడంపై ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేశ్? ధన్యవాదాలు తెలిపారు. ఎంపీలతో కలిసి నేడు మోదీని ఆయన కలిశారు. మంగళగిరి శాలువాతో ప్రధానిని లోకేశ్? సత్కరించారు. ఈ సందర్భంగా "కంగ్రాట్స్" అని లోకేశ్?కు మోదీ చెప్పినట్లు తెలిసింది. ప్రధాని నరేంద్ర మోదీతో విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీల బృందం భేటీ - మిగతా3లో



## అమిత్ షా ఆదేశాల మేరకు ఈసీ పనిచేస్తోంది

- అసెంబ్లీ ఎన్నికలు రద్దు చేసి బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ కుట్ర
- మరికొద్ది రోజుల్లో బంగాల్ శాసనసభ ఎన్నికలు
- భారతీయ జనతా పార్టీపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపాటు
- బంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించడానికి బీజేపీ కుట్రపన్నుతోందని విమర్శలు

# ప్రధానిని కలిసిన మంత్రి లోకేశ్, ఎంపీలు

-మొదటిపేజీ తరువాయి

అయింది. లోక్?సభలో అమరావతి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో లోకేశ్?తో పాటు ఎంపీలు ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. మోదీని శాలువాతో లోకేశ్ సత్కరించారు. ఈ సందర్భంగా కంగ్రాట్స్? అంటూ ఆయన్ను ప్రధాని అభినందించారు. అనంతరం లోక్?సభ స్పీకర్ ఓం బిర్లను కూడా లోకేశ్ ఎంపీలు కలిశారు. సభలో బిల్లు పెట్టి ఆమోదం పొందేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. "అమరావతి బిల్లు చట్టబద్ధత బిల్లుపై లోక్?సభలో ఆమోదం లభించిన సందర్భంగా ప్రధాని మోదీని కలవడం నాకు దక్కిన గౌరవం. లోక్?సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందినందుకు, ఆంధ్రప్రదేశ్ కోట్లాది ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా అమరావతి రాజధాని కోసం రైతుల సుదీర్ఘ పోరాటాన్ని మోదీతో పంచుకున్నాను." – మంత్రి లోకేశ్

ఎక్స్?లో మంత్రి లోకేశ్ ట్వీట్: "అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ముందుకు సాగుతున్న ఈ తరుణంలో రాష్ట్రం భవిష్యత్ కోసం, రైతులు కోసం నిలిచిన మన కూటమి ఎంపీలను ఈరోజు కలవడం ఎంత సంతోషంగా ఉంది" అని మంత్రి లోకేశ్ తన ఎక్స్? వేదిక ద్వారా ట్వీట్ చేశారు.

జగన్ ఒక్క ఇటుకనూ తాకలేరు: వైఎస్సార్సీపీ అధినేత జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకను కూకడా తాకలేరని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమరావతి బిల్లు పై చర్చలో పాల్గొనకుండా వైఎస్సార్సీపీ సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనమని మండిపడ్డారు. అమరావతి చరిత్ర-సంస్కృతి, ఆవశ్యకతను సభ్యులు వివరిస్తుంటే ఒక ఆంధ్రుడిగా తన రోమాలు



నిక్కబొడుచుకున్నాయని బుధవారం (నిన్న) ఎక్స్ వేదికగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు మద్దతుగా నిలవడం, 5 కోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. లోక్?సభ వేదికగా అమరావతి గొప్పతనం దేశమంతటకీ మరోసారి పరిచయమైందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. చర్చ మొత్తం టీవీలో చూశానన్నారు. ఎంతో ఉత్కంఠగా అనిపించిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధిని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ శాశ్వతం రాజధాని అమరావతి అజరామరం అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు నేడు రాజ్యసభ ముందుకు రానుంది. ఏపీ రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ రూపొందించిన చట్ట సవరణ బిల్లుకు నిన్న(బుధవారం) లోక్‌సభ ఆమోదం తెలిపింది. వెంటనే ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. ఇవాళ కేంద్రమంత్రి నిత్యానంద రాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. అమరావతి బిల్లుపై రాజ్యసభలో జరిగే చర్చను గ్యాలరీ నుంచి లోకేశ్ వీక్షించనున్నారు. మరోవైపు లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడంపై పార్టీ ఎంపీలను మంత్రి లోకేశ్? అభినందించారు.

# చరిత్రలో మరో కీలక ఘట్టం

-మొదటిపేజీ తరువాయి

చట్టబద్ధతకు కాంగ్రెస్, దీజీూ, ుణూ, ఆప్, తృణమూల్, దీజీణ, జీణఖ, =జీణ, దీ=ూ, ఉద్ధవ్ శివసేన పార్టీల ఎంపీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి రామ్మోహన్? నాయుడు తెలుగు ప్రజలందరికి ఇవాళ చరిత్రాత్మకమైన రోజు అని అన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడాన్ని తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుంది. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకోవడం మా నాయకుడు నేర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని గురించి ప్రజలకు స్పష్టత ఇస్తున్నాం. రాజధాని కోసం ఉద్యమించిన రైతులు, మహిళలకు సరైన న్యాయం దక్కింది. విభజన సమయంలో ఒక రాష్ట్రానికి రాజధాని ఉంది, మరో రాష్ట్రానికి లేదు' అని వెల్లడించారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి : అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి పాల్గొన్నారు. "బిల్లు ప్రవేశపెట్టడం రైతుల విజయం. రాజధాని ఉద్యమ సమయంలో రైతులను, మహిళలను తీవ్రంగా హింసించారు. రాజధానిపై 12 ఏళ్లుగా అస్పష్టతగా ఉంది. అస్పష్టత వల్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. గత సీఎం(వైఎస్ జగన్) మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దుగరాజపట్నం పోర్టు ఇస్తామని హామీ నెరవేర్చలేదు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందే. ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి. 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు" అని రేణుకా చౌదరి తెలిపారు.

**తెలుగుజాతికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా**

అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ, "రాజధాని కోసం 29 వేలమంది రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారు. భవ్య రాజధాని సాకారం కోసం ఏపీ ప్రజలు కలలు కన్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పం తీసుకున్నారు. వికసిత్ భారత్ సాకారం కోసం వికసిత్ ఆంధ్ర నిర్మాణం ఆవశ్యకం. వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం వికసిత్ రాజధాని అవసరం ఉంది. రాజధాని కోసం సుదీర్ఘంగా పోరాడిన మహిళలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.

**అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం**

అనంతరం బీజేపీ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, " అమరావతికి చట్టబద్ధత బిల్లుకు మద్దతిస్తున్నాం. అమరావతిని రాజధాని చేయడం ప్రజలందరికీ ఆమోదయోగ్యం. అమరావతికి పూర్తిగా మద్ధతు ఇస్తున్నా. అమరావతి ఏపీకి మధ్యలో ఉంటుంది. పాలనాపరంగా సౌలభ్యంగా ఉంటుంది. అమరావతి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషిచేస్తున్నారు. పవిత్ర భూమిలో రాజధాని తప్పనిసరిగా వర్ధిల్లుతుంది. అందరికీ ఆమోదయోగ్యమైన రాజధానిని అందరూ సమర్థించాలి' అని అన్నారు.

**రాజ్యసభ నుంచి వైఎస్సార్సీపీ వాకౌట్**


అనంతరం వైఎస్సార్సీపీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ," రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తుందనే దానిపై బిల్లులో స్పష్టత లేదు. రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలి. ఏపీకి ప్రత్యేక హోదా విషయంపై బిల్లులో ప్రస్తావన లేదు. ప్రత్యేక హోదాపై ప్రస్తుత అధికార పార్టీ ఎప్పుడో మరచిపోయింది. ప్రత్యేక హోదాపై వైఎస్సార్సీపీ మాత్రం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుంది. అమరావతి రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. వేలకువేల ఎకరాలు తీసుకున్నారు, ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. ఇప్పటివరకు ఒక్క ప్లాటు కూడా అమరావతి రైతులకు ఇవ్వలేదు. ఈ భూములు చాలదన్నట్లు కొత్తగా మళ్లీ భూముల సేకరణ మొదలుపెట్టారు. అమరావతి రైతుల వేదన చంద్రబాబుకు పట్టట్లేదు. రెండేళ్లలోనే సుమారు రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు." అని ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలోనే వైఎస్సార్సీపీ వాకౌట్ చేసింది.

అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీల ఎంపీలు మాట్లాడారు. చర్చలో 17 మంది సభ్యులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ మినహా అమరావతికి 10 పార్టీలు మద్దతు తెలిపాయి. ఎలాంటి సవరణలు లేకుండా ఉభయ సభల్లో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధానిగా అమరావతి ఏర్పాటైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో అమరావతి అంతర్జాతీయ నగరంగా ఎదుగుతుందని ఆకాంక్షించారు. బిల్లుపై అన్ని పార్టీల సభ్యుల ప్రసంగాలపై జవాబిచ్చిన కేంద్రమంత్రి నిత్యానందరాయ్ ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రూపంలో కొత్త రాజధాని వచ్చిందని అభినందనలు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరడంతో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేలా అమరావతి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. బిల్లుకు సభ్యులందరి మద్దతు ఉంది కనుక పాస్ చేయాలని రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అనంతరం సభ్యులందరి సమ్మతితో అమరావతికి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఛైర్మన్ సి.పి.రాధాక్రిష్ణన్ ఆమోదముద్ర వేశారు. సభ్యుల జై అమరావతి, జై భారత్ నినాదాలు సభలో మార్మోగాయి. వేంకటేశ్వరుడి ఆశీస్సులతో అమరావతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు వర్ధిల్లాలని ఉపరాష్ట్రపతి రాధాక్రిష్ణన్ ప్రార్థించారు.

అమరావతికి చట్టబద్ధత బిల్లుపై చర్చను మంత్రి నారా లోకేశ్?, లోక్‌సభ ఎంపీలు, ముఖ్య నేతలతో కలిసి గ్యాలరీలో కూర్చొని ఆసక్తిగా వీక్షించారు. చర్చ ముగిసి బిల్లు ఆమోదం పొందగానే అంతా లేచి కరతాళధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు.

# ఏప్రిల్ లోనే గూగుల్ డేటా సెంటర్ భూమి పూజ

**విశాఖపట్టణం :** విశాఖపట్నం జిల్లాలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు చకచకా అడుగులు పడుతున్నాయి. తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే భూములు కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయా భూములలో జంగల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు కూడా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. మరోవైపు గూగుల్ డేటా సెంటర్ నిర్మాణానికి ఈ నెలలోనే భూమి పూజ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.విశాఖపట్నం జిల్లాలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆనందపురం మండలంలోని తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ ప్రాజెక్టు కోసం కేటాయించిన భూముల్లో అధికారులు జంగల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నారు. డేటా సెంటర్ కోసం తర్లువాడలోని సర్వేనంబర్ ఒకటిలో ఉన్న 308 ఎకరాలను ఏపీ ప్రభుత్వం గూగుల్ సంస్థకు కేటాయించింది. అలాగే ఆయా భూముల రైతులకు ఇప్పటికే నష్టపరిహారాన్ని జమ చేసింది. గూగుల్ డేటా సెంటర్‌కు కేటాయించిన భూములలో మామిడి, జీడి మామిడి వంటి తోటలు, ఇతర చెట్లు ఉన్నాయి. వీటిని తొలగించే పనిని ఏపీ ప్రభుత్వం ఏపీఐఐసీకి అప్పగించింది.ఏపీఐఐసీ ఓ కాంట్రాక్టర్‌కు ల్యాండ్ స్కేపింగ్ పనులు అప్పగించింది. ఈ నేపథ్యంలో సదరు కాంట్రాక్ట్ సంస్థ జంగల్ క్లియరెన్స్ పనులు చేపట్టగా.. మెజారిటీ పనులు పూర్తయ్యాయి. భూమిని చదును చేయాల్సి ఉంది. మరోవైపు ఏప్రిల్ నెలలోనే గూగుల్ డేటా సెంటర్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే పనులు వేగవంతం చేశారు. మరోవైపు గూగుల్ అనుబంధ సంస్థ అయిన రైడెన్






ఇన్ఫోటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని నోటిఫైడ్ భాగస్వామ్య సంస్థ కలిసి 1000 మెగావాట్ల సామర్థ్యంతో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఈ డేటా సెంటర్ కోసం15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది.ఈ ప్రాజెక్టు కోసం ఏపీ ప్రభుత్వం తొలుత విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో 480 ఎకరాలు కేటాయించింది. అయితే గూగుల్ ప్రతినిధులు అదనపు భూములు కోరటంతో.. ఏపీ ప్రభుత్వం రాంబిల్లిలో 174.8 ఎకరాలు, తర్లువాడ లో 266.6 ఎకరాలు, అడవివరంలో 160 ఎకరాలను కలిపి 601.4 ఎకరాలను కేటాయించింది. ముందుగా అనుకున్న ప్రకారం తొలుత తర్లువాడలో డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్ల కోసం ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఇటీవలే విశాఖపట్నంలో పర్యటించారు. ఏపీఐఐసీ అధికారులతో తర్లువాడ భూములను పరిశీలించారు. ఈ క్రమంలోనే జంగల్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేశారు.

## అమరావతి బిల్లు విజయం రైతులదే

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్ అన్నారు. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయాన్ని కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారని జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారని లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారని చెప్పారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలూ మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే అని లోకేశ్ అన్నారు. "అమరావతిలో రూ.50 వేల కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం వల్ల ఐదేళ్లు నష్టపోయాం. ఐదేళ్లు నష్టపోవడం వల్ల రాజధానిలో నిర్మాణం వ్యయం పెరిగిపోయింది. ఏపీలో విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నాం. జగన్ గెలిచిన ఆర్నెళ్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా మట్నదలుపెట్టారు. 2024 ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో 11 పార్టీలు మాట్లాడాయి. 11 సంఖ్య వైఎస్సార్సీపీ వెంటాడుతోంది."

**గ్రహణం వీడి చట్టబద్ధత వచ్చింది:**

రాజధానికి పట్టిన గ్రహణం వీడి, ప్రజారాజధాని అమరావతికి చట్టబద్ధత వచ్చిందని మంత్రి నారా లోకేశ్ ఎక్స్?లో పోస్ట్? చేశారు. చట్టబద్ధతకు సహకరించిన పార్టీలు, నేతలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఆనంద సమయంలో అమరావతికి దీపహారతులు ఇద్దామన్నారు. ఈరోజు రాత్రి 7 గంటలకు ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి ఈ చారిత్రాత్మక విజయాన్ని జరుపుకుందామని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ దీపాలతో సెల్ఫీ తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయాలని సూచించారు. మన రాజధాని మన గౌరవం అన్నారు. చూాూష్ణుఅఎం×అఎఋ హ్యాష్‌ట్యాగ్‌తో అందరూ షేర్ చేయాలని ఎక్స్ వేదిక ద్వారా లోకేశ్ కోరారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో పాల్గొన్న ఎంపీలకు లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ గ్యాలరీ నుంచి బయటకొచ్చాక పలు పార్టీల ఎంపీలను లోకేశ్ కలిశారు. రాజ్యసభ క్యాంటీన్‌లో ఎంపీలతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ బిల్లు నేడు (గురువారం) రాజ్యసభలో ప్రవేశపెట్టగా, సుమారు రెండు గంటల చర్చ అనంతరం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత కేంద్ర కేబినెట్ పోస్ట్ ఫ్యాక్టో ర్యాటిఫికేషన్ చేసి అనంతరం రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి ఆమోదం అనంతరం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

## పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి

-మొదటిపేజీ తరువాయి

నిమ్మల పునరావాస కాలనీల నిర్మాణాన్ని సైతం వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని మంత్రి నిమ్మల తెలిపారు. గత ప్రభుత్వం నిర్వాకంతో డయాఫ్రం వాల్ దెబ్బతిని, రూ.440 కోట్ల మేర ప్రజాధనం వృథా అయ్యిందని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నిపుణుల సూచనలతో రూ.900 కోట్లతో మరో డయాఫ్రం వాల్ నిర్మించిందని అలానే గత ఏడాది జనవరి 18న ఈ పనులు ప్రారంభించారని వెల్లడించారు. రికార్డు స్థాయిలో 440 రోజుల్లో 1,372 మీటర్ల పొడవైన కొత్త డయాఫ్రం వాల్ నిర్మించిందని కొనియాడారు. ఈ పనులు పూర్తి కావడంతో మంత్రి నిమ్మల రామానాయుడు ఇంజినీర్లను సన్మానించి ప్రాజెక్టు వద్ద స్వీట్లు పంచారు.

పోలవరం ప్రాజెక్టును సందర్శించిన గవర్నర్ : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. కాకినాడ నుంచి హెలికాప్టర్ ద్వారా ప్రాజెక్టు ప్రాంతానికి వచ్చారు. గవర్నర్ ముందుగా ఏరియల్ వ్యూ ద్వారా ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టు హిల్ వ్యూ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్నారు. గవర్నర్?కు మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, ప్రాజెక్టు అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ప్రాజెక్టు హిల్ వ్యూ నుంచి ప్రాజెక్టును గవర్నర్ పరిశీలించారు. హిల్ వ్యూ వద్ద ప్రాజెక్టు ఈఎన్సీ నరసింహమూర్తి మ్యాప్ ద్వారా ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును గవర్నర్?కు వివరించారు.

## యానిమేటర్లకు 5 జీ న్యూస్

**విజయవాడ :** ఏపీ ప్రభుత్వం రెండు నెలల క్రితం యానిమేటర్లకు ఇచ్చిన హామీా ఇచ్చిన హామీని త్వరలోనే నెరవేర్చనుంది. యానిమేటర్లందరికీ 5జీ మొబైల్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే అధికారులు జిల్లాలకు మొబైల్స్‌ను పంపించారు. త్వరలోనే యానిమేటర్లకు మొబైల్స్‌ను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. యానిమేటర్లకు ఇస్తున్న ఒక్కో ఫోన్ విలువ రూ.15 వేలు.. ఈ కొత్త మొబైల్స్ ద్వారా సేవల్ని మరింత వేగవంతం చేస్తామని యానిమేటర్లు చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యానిమేటర్లకు (వీవోఏ) తీపికబురు చెప్పింది. రెండు నెలల క్రితం చెప్పిన విధంగా యానిమేటర్లకు 5జీ మొబైల్స్‌ను అందించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు జిల్లాలకు మొబైల్స్‌ను ఇప్పటికే పంపించారు.. అవి డీఆర్డీఏ కార్యాలయాలకు చేరాయి. త్వరలోనే మొబైల్స్‌ను యానిమేటర్లకు పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు. యానిమేటర్లకు ఇస్తున్న ఒక్కో ఫోన్ ధర రూ. 15 వేల వరకు ఉంటుందని చెబుతున్నారు. ఈ మొబైల్స్ ద్వారా యానిమేటర్లు ప్రజలకు మరింత వేగంగా సేవలు అందించనున్నారు.డీఆర్డీఏ (జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ) ఆధ్వర్యంలో యానిమేటర్లు పొదుపు సంఘాలకు అండగా ఉంటున్నారు. సంఘాల పని తీరు పర్యవేక్షించడం, బుక్ కీపింగ్, బ్యాంకు లింకేజీ, రుణాలు ఇప్పించడం, ప్రభుత్వ రాయితీలు, వడ్డీ లేని రుణాలు, కొత్త సంఘాలను ఏర్పాటు చేయడం, డబ్బులు-మన లెక్కలు అనే యాప్‌కు సంబంధించిన సేవలను యానిమేటర్లు అందిస్తున్నారు. వీరు విధినిర్వహణలో భాగంగా కొన్ని యాప్స్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే వీరికి గతంలో ఇచ్చిన మొబైల్స్, ట్యాబ్స్ పనిచేయకపోవడంతో.. సొంత మొబైల్స్ వాడుతున్నారు. కొంత మంది ఫోన్లు మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు.దీంతో తమకు మొబైల్స్ ఇవ్వాలని యానిమేటర్లు ప్రభుత్వాన్ని కోరారు. వారిని వినతి పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మొబైల్స్ అందించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 వేల 500 మంది యానిమేటర్లు.. 5 వేల మంది కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు మొబైల్స్ అందించనున్నారు. ఈ మొబైల్స్ అందిస్తే సేవల్ని మరింత వేగవంతం చేస్తామని యానిమేటర్లు చెబుతున్నారుఏపీ ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు కూడా మొబైల్స్ అందించిన సంగతి తెలిసిందే. వారికి ఒక్కొక్కరికి రూ.12,500 విలువైన ఫోన్లను అందించడం కోసం ప్రభుత్వం రూ.74 కోట్లు ఖర్చు చేసింది. అంగన్‌వాడీలలో లబ్ధిదారుల వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం వారందరికి మొబైల్స్ అందించింది. మొత్తం మీద అంగన్‌వాడీలకు మొబైల్ కష్టాలు తీరిపోగా.. ఇటు త్వరలోనే యానిమేటర్లకు కూడా కొత్త 5జీ మొబైల్స్ అందజేయనున్నారు.

## హైదరాబాద్‌కు రెండు విమాన సర్వీసులు

**విజయవాడ :** ఏపీ నుంచి కొత్తగా పలు విమాన సర్వీసులు ప్రారంభంకానున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌కు కనెక్టవిటీని పెంచేలా ఈ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. రాజమహేంద్రవరం నుంచి మూడు కొత్త సర్వీసులు ప్లాన్ చేయగా.. తాజాగా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు కొత్తగా మరో రెండు విమాన సర్వీసులు ప్రారంభించనున్నారు. ఈ నెల 10 నుంచి ఒక విమాన సర్వీసు, 17 నుంచి మరో సర్వీస్ అందుబాటులోకి రానుంది విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి హైదరాబాద్‌కు రెండు కొత్త విమాన సర్వీసులు నడపనున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ నెల 10 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థ ఈ రెండు సర్వీసులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త విమాన సర్వీస్ హైదరాబాద్‌లో ఉదయం 6.05 గంటలకు బయల్దేరి ఉదయం 7.10 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది అన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో విజయవాడ నుంచి ఉదయం 07:30గంటలకు బయలుదేరి ఉదయం 08:40గంటలకు హైదరాబాద్‌కు వెళుతుందన్నారు.,ఈనెల 17 నుంచి ఫ్లై-91 ఎయిర్‌లైన్స్ సంస్థకు చెందిన మరో సర్వీసు హైదరాబాద్-విజయవాడ మధ్య అందబాటులోకి వస్తుందని లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు. ఈ విమానం 10:10 గంటలకు విజయవాడ నుంచి బయల్దేరి.. ఉదయం 11:30 గంటలకు హైదరాబాద్‌కు చేరుకుంటుందని ప్రకటించారు. ఈ రెండు సర్వీసుల్లో విమాన ఛార్జీలు రూ.4వేల నుంచి రూ.8 వేల మధ్య ఉంటాయని తెలిపారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక

## అసెంబ్లీలో చట్టబద్ధత తీర్మానంపై హర్షాతిరేకాలు

## చట్టబద్ధతతో రాజధానికి చేకూరిన భద్రత

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబులకు కృతజ్ఞతలు

## టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్

## ఎటపాకలో సంబరాలు చేసిన తెలుగు తమ్ముళ్లు



**ఎటపాక, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మువ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఎటపాక మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి అసెంబ్లీలో చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేయడం, అలాగే లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మకమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ, అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా రాజధాని భవిష్యత్తుకు పూర్తిస్థాయిలో రక్షణ చేకూరిందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి ఇది కీలక మలుపని పేర్కొంటూ.. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎటపాక మండల తెలుగు తమ్ముళ్ల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, నాయకులు పసుపులేటి రాంబాబు, అనుగోజు మురళి, గోసుల వీర్రాజు, టిడిపి పిచుకలపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు లావుడియా రవి, పాశం రాజు, దాడి ప్రవీణ్, దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు.

# బెట్టింగ్‌లతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు హెచ్చరిక**




**ఎటపాక, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ నేపథ్యంలో యువత క్రికెట్ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు సూచించారు. పోలవరం జిల్లా పోలీసు యంత్రాంగం ఆదేశాల మేరకు మండల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారు పలు కీలక సూచనలు చేశారు.

**బెట్టింగ్.. ఓ సామాజిక మహమ్మారి: సీఐ కన్నపరాజు**

ఈ సందర్భంగా సీఐ కన్నపరాజు మాట్లాడుతూ ఐపీఎల్ మ్యాచ్‌లను కేవలం వినోదం కోసం మాత్రమే చూడాలని, జూదంగా మార్చుకోవద్దని హితవు పలికారు. డబ్బులు పెట్టి బెట్టింగ్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టాలతో పాటు కుటుంబ, సామాజిక గౌరవం కోల్పోయే పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరించారు. మొదట్లో గెలుపు అదృష్టంగా అనిపించినా చివరికి తీవ్ర నష్టం, మానసిక వేదన తప్ప ఏమీ మిగలదని పేర్కొన్నారు. కుటుంబం కోసం సంపాదించిన సొమ్మును బెట్టింగ్‌లో కోల్పోవడం జీవితాంతం బాధ కలిగించే సమస్యగా మారుతుందని తెలిపారు.

**'తల్లికి వందనం' పేరుతో మోసాలు..**

**జాగ్రత్త : ఎస్సై అప్పలరాజు**

ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పేరుతో వస్తున్న నకిలీ ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం పేరుతో మోసగాళ్లు కాల్స్ చేసి ఓటీపీలు అడిగి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని హెచ్చరించారు.

**పోలీసుల కీలక సూచనలు:**

అపరిచితులు పంపే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు. బ్యాంకు వివరాలు, పిన్ నంబర్లు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోవద్దు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు. సైబర్ మోసం జరిగిన వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలి అని అన్నారు.

# అహోబిలం పారువేట ఉత్సవంకు యూనెస్కో గుర్తింపు కోసం పార్లమెంట్ లో గళం విప్పిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**బనగానపల్లె (నంద్యాల)ఎప్రిల్ =02 ప్రజా జ్యోతి ప్రతినిది** గురువారం భారత పార్లమెంట్ లో అహోబిలం పారువేట ఉత్సవానికి యునెస్కో వారసత్వ గుర్తింపు కోసం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వం కు విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం, నల్లమల కొండలలోని అహోబిలం ఆలయంఉందని, శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి అంకితం చేయబడిన అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రాలలో ఒకటి అహోబిలం అని, నరసింహస్వామి తన ఉగ్రరూపంతో అవతరించిన ప్రదేశంగా అహోబిలంను పూజిస్తారని, ప్రహ్లాదుడిని రక్షించి, చెడును సంహరించడానికి. నవ నరసింహ అని పిలువబడే నరసింహుని తొమ్మిది రూపాలతో కూడిన ఈ అహోబిలం ఆలయం భక్తి, ధైర్యం, దైవ కృపకు ప్రతీకగా నిలుస్తుందని, అహోబిలంలోని అటవీ సమీప ప్రాంతంలో ఉన్న 33 గ్రామాలలో 40 రోజుల పాటు 'పారువేట ఉత్సవం' అనే ఒక ప్రత్యేకమైన పండుగను జరుపుకుంటారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆరు శతాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈ పారువేట ఉత్సవ పండుగ, విశ్వాసం, భక్తి, సామాజిక, మత సామరస్యానికి ఒక విశిష్ట ఉదాహరణ అని, భక్తులను ఆశీర్వదించడానికి మహా అవతార్ నరసింహ విగ్రహాన్ని ప్రతి వీధికి, ప్రతి ఇంటికి ఊరేగిస్తారని, చెంచు గిరిజన సమాజానికి ఆ దేవుడితో ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక అనుబంధం ఉందని. ఎందుకంటే, రాక్షస రాజు హిరణ్యకశిపుడిని సంహరించి, ప్రహ్లాదుడిని రక్షించిన తరువాత, ఆ దేవుడు చెంచు లక్ష్మిని వివాహం చేసుకున్నాడని నమ్ముతారన్నారు. మహా అవతార్ నరసింహ కథ గొప్ప భక్తితో నిండిన కథ. ప్రతి తల్లి తన బిడ్డ పరమేశ్వరుని పట్ల భక్తిగల భక్త ప్రహ్లాదునిలా ఉండాలని కోరుకుంటుందని, పారువేట ఉత్సవం దాని విశిష్టత కారణంగా ఒక సజీవ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని. ఆరు శతాబ్దాలకు పైగా వారసత్వంగా వస్తున్న ఈ జ్ఞానం, నైపుణ్యం యునెస్కో వారి మానవజాతి అమూర్త సాంస్కృతిక వారసత్వంగా గుర్తింపు పొందడానికి అర్హమైనదని, ఇది మౌఖిక సంప్రదాయాలను, ఆలయ ఆచారాలను, సామూహిక భాగస్వామ్యాన్ని తరతరాలుగా విశ్వాసం సంక్రమించడాన్ని పరిరక్షిస్తుందని. అడ్డంకులను తొలగించి, సామూహిక గుర్తింపును బలోపేతం చేయడం ద్వారా



సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహిస్తుందని. శతాబ్దాల నాటి ఈ ఆచారం సమాజానికి భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందని. దీనిని ప్రపంచ స్థాయిలో గుర్తించడం ద్వారా ఈ ప్రాచీన సంప్రదాయాన్ని పరిరక్షించడమే కాకుండా, శాంతి, భక్తి, ఐక్యతను ప్రేరేపిస్తూనే ఉన్న భారతదేశపు సజీవ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కూడా మనం గౌరవించినట్లు అవుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభ దృష్టికి తెచ్చారు. అహోబిలం పారువేట ఉత్సవానికి యునెస్కో సాంస్కృతిక వారసత్వ హోదాను సిఫార్సు చేయాలని భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నానని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో విన్నవించారు.

# కోతులుగుట్టలో సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవం ఘనంగా... భక్తులతో కళకళలాడిన వనదుర్గ దేవి ఆలయం

**దేవర బాల తుష్టి సాయి కమల్( సహస్ర)**

**కూనవరం ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి )** పోలవరం జిల్లా కూనవరం మండలం కోతులుగుట్ట గ్రామంలో శ్రీ ఏడుపాయల వనదుర్గ దేవి, శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవం మంగళవారం నుండి గురువారం వరకు కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. ఈ జాతరలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవరబాల తుష్టి సాయి కమల్ (సహస్ర) మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈ జాతరను సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ముందుగా గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి, సమ్మక్క-సారలమ్మ కర్రలకు ఆహ్వానం పలికారు. అనంతరం గంగపూజ, గంగా స్నానం, అమ్మవార్లకు ఆడేరాలు, ముంతలు సమర్పించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కన్నేపల్లి శ్రీ సారలమ్మ అమ్మవారిని వన పోతురాజు కంకణంతో ఆహ్వానించి, ఎదురు గోళ్ళు కలిపి గద్దె మేళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం గద్దె ఎక్కించి, శ్రీ నాగులమ్మ తల్లి పుట్టబంగారం తీసుకురావడం, శ్రీ సమ్మక్క తల్లి పగిడిద్ద రాజుల కళ్యాణం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జాతరలో భక్తులు



తమ మొక్కుబడులను చెల్లించుకుంటూ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వన పూజారులు (గద్దె పూజారులు) కిచ్చ వీరబాబు, కిచ్చా లక్ష్మణ్ మాట్లాడుతూ, అమ్మవారిని నమ్మి కోరుకున్న కోరికలు తప్పకుండా నెరవేరుతున్నాయని





తెలిపారు. ముఖ్యంగా సంతానం లేని వారికి సంతానం కలగడం వంటి అనేక ఆశీర్వాదాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈ విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి జాతరను అంగరంగ వైభవంగా జరుపుతున్నారు.

# చెన్నూరు ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లల అమ్మకం దారుణం

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పెద పల్లె వెంకటరామిరెడ్డి**



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 2** చెన్నూరు వైద్యశాలలో పసిబిడ్డను అమ్మకం దారుణమైన విషయమని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పెదబల్లె వెంకటరామ్ రెడ్డి అన్నారు. గురువారం అయిన చెన్నూరులో విలేకరితో మాట్లాడుతూ చెన్నూరు చరిత్రలోనే ఇది మొదటిసారి అని ఇది చాలా దారుణమైన విషయమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్షణ లేకపోతే ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందని అన్నారు, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలంటేనే భయపడుతున్నారని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ వహించవలసిన బాధ్యత ఆస్పత్రి సిబ్బంది పైన ఉందని, ప్రజల ఆరోగ్యం బాగు చేస్తారని నమ్మకం ప్రజల కలగాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇలా తప్పుడు మార్గంలో ప్రయాణించడం అన్నార్తులకు దారి చూస్తుందని అన్నారు, దీనిపై ఉన్నంత అధికారులు స్పందించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి వారిని తొలగించి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అంటే నమ్మకం కలిగే చేయాలని అన్నారు

# గ్రామ ప్రథమ పౌరుల పదవీకాలం నిన్నటితో ముగిసింది

**రెండు రోజుల్లో గ్రామాలకు ప్రత్యేక అధికారులు.**




**బనగానపల్లె ఎప్రిల్ =02 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గం 9-2-2021 సంవత్సరంలో ఆయా గ్రామాలకు పంచాయతీ ఎన్నికలు జరిగాయి. దీంతో అదే రోజు గెలుపొందిన నాయకులు గ్రామ ప్రథమ పౌరులుగా (సర్పంచులు) బాధ్యతలు చేపట్టినారు. వారి పదవికాలం నిన్నటితో(2-04-2026)ముగియనుంది. అందువల్ల ఉన్నత అధికారులు గ్రామాలు అభివృద్ధి దశలో పయనించాలంటే రెండు రోజుల్లో ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించాల్సి ఉంది. కానీ ఎన్నికల సమయం వరకు మమ్మల్ని (ప్రస్తుత సర్పంచులు)కొనసాగిస్తే రావలసిన బిల్లులు వస్తాయని ఆశతో ఎదురుచూస్తూన్నరు. కాగా ఎన్నికల సమయం వరకు"ఏశాఖలకు చెందిన అధికారులను" గ్రామాలకు నియమిస్తే బాగుంటుందని ఉన్నత అధికారులు ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉన్న సర్పంచులు అప్పటినుండి ఇప్పటిదాకా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని పదవుల్లో కొనసాగారు. నియోజకవర్గంలోని అన్నిమండలాలలో సర్పంచులతో పాటు ఇతర గ్రామాల సర్పంచులు గ్రామాల అభివృద్ధి కొరకు సొంత డబ్బులను ఖర్చు చేశారు. కానీ ప్రభుత్వం నుంచి ఇంతవరకు బిల్లులు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఖర్చు చేసిన బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు ఇస్తారా లేక వివిధ శాఖలకు చెందిన అధికారులను నియమిస్తారా లేని పక్షంలో ప్రస్తుత సర్పంచులు బాధలు పరిశీలించి వారిని కొనసాగిస్తారా అన్నది 1లేక 2 రోజుల్లో తెలుస్తుంది. మరి ఎమి జరుగుతుందో వేచి చూడాలి

# పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గం లోని పలు వివాహ కార్యక్రమాలకు హాజరు అయిన బనగానపల్లె నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా జిల్లాపరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైసీపి నాయకులు అబిమానులు పాల్గోన్నారు

# శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి కి గౌడ సంఘం వారు ఘనంగా నివాళులు అర్పించారు



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె పట్టణంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్బంగా గౌడ సంఘము బనగానపల్లె వారు ఘనంగా నివాళులు అర్పిచడమైనది ఈ కార్యక్రమం లో జాతీయ బి. సి సంక్షేమ సంఘము బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు ఈడిగ వెంకటరమణ గౌడ్, బనగానపల్లె గౌడ్ సంఘము అధ్యక్షులు దేవుడు గౌడ్, బీజేపీ అధ్యక్షులు రూరల్ హరికృష్ణ గౌడ్, పలుకూరు మాసన్న గౌడ్, సంజీవ్ గౌడ్,విజయ్ గౌడ్, కొండయ్య గౌడ్, సుబ్బారాయుడు గౌడ్, జయమధు గౌడ్,రిషి కుమార్ గౌడ్, నరేంద్ర గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు

## జనసేన కుటుంబ సభ్యులకు భీమా చెక్కుల పంపిణీ

**కుటుంబాలు ఆర్థికంగా బలంగా ఉండాలనేది పవన్ కళ్యాణ్ కోరిక**



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి మదుసుద్ రెడ్డి** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం. లింగందిన్నె గ్రామానికి చెందిన బండి యోనా ఇటీవల ఒక ప్రమాదం లో మరణించడం జరిగింది. ఈ సమాచారాన్ని ఇరిగెల బ్రదర్స్ , ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారికి మరియు ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి గారికి తెలియజేశారు. ఈ సమాచారాన్ని ఆయన పార్టీ దృష్టికి తీసుకొని పోయారు.వీరి కుటుంబానికి ఆసరాగా జనసేన పార్టీ ఐదు లక్షల చెక్కును మంగళగిరి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు రామ్ తాళ్లూరి గారు అందజేసి వారి కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చారు. వీరి వెంట జనసేన పార్టీ రాయలసీమ ఎలక్షన్ కమిటీ జోన్ సభ్యులు మాభుసేన్ గారు కూడా పాల్గొన్నారు.ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వాలను ఇరిగెల రాంపుల్లా రెడ్డి ఇరిగెల సూర్య నారాయణ రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లోనే రికార్డు స్థాయిలో సభ్యత్వాలు చేయించి న సంగతి తెలిసిందే..గతంలో వారి పిలుపు మేరకు సభ్యత్వాలు చేయించుకున్నందుకు ఈరోజు వేర్వేరు ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు ఐదు లక్షల చెక్కులు రావడానికి ప్రధాన కారణమని అయినే అన్నారు

## పంచాయతీ పాలక వర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం..





**కూనవరం ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి )** పోలవరం జిల్లా కూనవరం మండలం పెద్దార్కూర్ పంచాయితీ పాలకవర్గం అయిన వార్డ్ మెంబర్లు, సర్పంచ్‌ల ఐదు ఏళ్ల కాలం ముగియడంతో వారికి పంచాయితీ కార్యదర్శి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దార్కూర్ సర్పంచ్ నాగమణి కి ఘనంగా సన్మానం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ గడిచిన ఐదు ఏళ్లలో పంచాయతీని అభివృద్ధి చేయడం జరిగిందని నీటి సమస్య లేకుండా చేశామని తెలిపారు. ఐటీడీఏ కార్యాలయాల్లో, కలెక్టర్ వద్దకు వెళ్లి కూడా పంచాయితీ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశామని అన్నారు.పార్టీలకు అతీతంగా పని చేశామని అన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న వాటర్ ట్యాంక్ పనులను కొబ్బరికాయ కొట్టి పనులు పూర్తి చేసి నీటి సరఫరా ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమం లో ఎంపీటీసీ అమ్మాజి చిచ్చడి విజయ లక్ష్మి,వార్డ్ మెంబర్లు రాములమ్మ,సురేష్,రాజమ్మ,, లక్ష్మి రమేష్, లచ్చయ్య, కమల, మంగమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల జేపీసీ నూతన కమిటి ఎన్నిక



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె మండల దివ్యంగా జేఏసీ నూతన కమిటీని ఆర్ డి వో ఆఫీస్ నందు నంద్యాల జిల్లా దివ్యాంగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అందనం దేవరాజు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది తర్వాత ఆయన మాట్లాడుతూ ఇకనుండి దివ్యాంగులు భవిష్యత్తు కార్యాచరణ కోసం సుదీర్ఘ పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన దివ్యాంగులకు తెలియజేశారు మండల అధ్యక్షుడిగా అజీజ్ భాష ఉపాధ్యక్షుడిగా గోపి ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు ప్రచార కార్యదర్శిగా సుబ్బయ్య ట్రెజరరీగా మా భాషను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు

## రంప యర్రంపాలెం అగ్ని ప్రమాద బాధితులకు కంబాల చేయూత

**రెండు కుటుంబాలకు 15,000 రూపాయలు నగదు, 50 కిలోల బియ్యం పంపిణీ..**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 02::** గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామంలోని భవాని నగర్ శివారులో కుంజాల రఘుపతి, కుటేటి దుర్గాలకు చెందిన రెండు తాటకిల్లు సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయాయి. బాధితులు కట్టు బట్టలతో వీధిన పట్టారు. ఈ విషయాన్ని కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా ఆయన అందుబాటులో లేనప్పటికీ ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రెండు కుటుంబాలకు 15,000 రూపాయలు నగదు, 50 కిలోల బియ్యాన్ని ప్రకటించారు. వాటిని రామసేన సభ్యులు బీజేపీ నాయకులు బాధితుల వద్దకు వెళ్లి వారికి అందజేసి, వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కంబాల శ్రీనివాసరావు బాధితులను వీడియో కాల్ ద్వారా పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, కాళ్ళ బుజ్జి, గంటా రాధాకృష్ణ, మండే గౌతమ్, అంబటి శ్రీను, పోతుల కుమారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన మర్రిగూడెం పంచాయతీ పాలకవర్గం --- సన్మాన సభలో సేవలకు కీర్తి



**కూనవరం, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా కూనవరం మండలం మర్రిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో ఘనంగా వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి టెంకే రాజబాబు ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులను సాలువాలతో సత్కరించి, ఐదేళ్లపాటు గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో సత్య ప్రసాద్, చూచిరేవుల గూడెం పంచాయతీ కార్యదర్శి బాబురావు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు వెంకటరమణ, శ్యామ్ పాల్గొన్నారు. అలాగే రేపటి నుండి మర్రిగూడెం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా కూనవరం తహసీల్దార్ జె. ధర్మేంద్ర బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ హజరత్ అబ్దుల్ గఫ్ఫార్ షా ఖద్రి గందం మహోత్సవానికి రాష్ట్ర యువజన ప్రదాన కార్యధర్శి కాటసాని ఓబుల్ రెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** వైయస్సార్ కడప జిల్లా కమలాపురం పట్టణంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ హజరత్ అబ్దుల్ గఫ్ఫార్ షా ఖాద్రి గారి గంధము సందర్భంగా దర్గా కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ గారి ఆహ్వానం మేరకు దర్గా ను సందర్శించి ప్రత్యేక ఫాతేహాలు సమర్పించిన వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి దర్గా పీఠాధిపతి శ్రీ హజరత్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి ని, ఉప పీఠాధిపతి దస్తగిరి షా ఖాద్రి గని కలిసి వారి ఆశీర్వాదం తీసుకొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి పాల్గొన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,కోనేటి దుర్గా ప్రసాద్, కటికవానికుంట మోహన్ రెడ్డి, మమ్మదా, చంద్రమౌళి దేవరకొండ హరి తదితరులు.పాల్గోన్నారు

## శ్రీ మాతా బంగారమ్మ దేవి, నూతన గోపుర కలశం, నూతన దేవతా విగ్రహాల ప్రతిష్టాపన...



**నందవరం ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి ):**మండల కేంద్రమైన నందవరం గ్రామంలో ప్రసిద్దిగాంచిన శ్రీ శ్రీ శ్రీ మాతా బంగారమ్మ దేవి దేవాలయం నూతన గోపుర కలశం నూతన దేవతా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలకు హజరైన దేశాయ్ నెట్వర్క్ అదినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్. అలయ పెద్దలు మేళతాళాలతో గురురాజ్ దేశాయ్ గారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా వేదమంత్రాలతో, మంగళ వాయిద్యాలతో భక్తాదుల నడుమ ఒక పవిత్రమైన పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయపెద్దలు, వాల్మికి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి అంజిగారు, వివిద పార్టీల నాయకులు, వాల్మికి నాయకులు, గ్రామపెద్దలు మరియు భక్తాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కూటూరు గ్రామ పంచాయతీపాలకవర్గ సభ్యులను సన్మానించిన సచివాలయం సిబ్బంది.



**కూనవరం ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి )** కూనవరం మండలం కూ టూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులను. సన్మానించారు.గత 5 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని సభ్యులు మాట్లాడటం జరిగింది.భవిష్యత్తు లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసే దానిలో ప్రతి సభ్యుడు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ పాయం సీతారామయ్య మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలంలో పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వాలు ఇచ్చిన అరకొర నిధులతో పంచాయితీ పనులు చేశామని అన్నారు. పంచాయతీ అభివృద్ధి కోసం ఐటీడీఏ అధికారుల, కలెక్టర్ సహకారం తో పనుల చేశామని అన్నారు. మంచినీటి సమస్యలు లేకుండా చేశామని, ప్రతి గ్రామస్తుని సమస్యను పరిస్కారం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.వెంకమ్మ,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి నాగమల్లి,వార్డ్ మెంబెర్ కట్టం ప్రభాకర్, బొడ్డు కాంతమ్మ, దాసరి సత్యం, కారం సీత,చిన్న ముత్తయ్య సచివాలయం వెల్ఫేర్ అధికారి రమేష్, ఏ. ఇ. ఓ.వినోద్ బొర్రయ్య , వినోద్ పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధత ఒక చారిత్రాత్మక నిర్ణయం

**జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్**



**ఎటపాక, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆంధ్రుల ఆత్మగౌరవానికి దక్కిన గౌరవమని జనసేన పార్టీ ఎటపాక మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ కొనియాడారు. గురువారం ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తోందని, గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా 'మూడు ముక్కల ఆట' ఆడిందని విమర్శించారు.రైతుల పోరాట ఫలితం అమరావతికి ఈరోజు లభించిన చట్టబద్ధత వెనుక అమరావతి రైతాంగం చేసిన సుదీర్ఘ పోరాటం, వారి త్యాగాలు ఉన్నాయని, ఇది వారి పోరాట విజయమని పేర్కొన్నారు.అమరావతి చట్టబద్ధత బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమరావతికి దక్కిన ఈ గౌరవంతో రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఊరూరా స్వీట్లు పంచుకుంటూ పండుగలా జరుపుకుంటున్నారని గంగాధర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృక్షాన్నిరా నేను వృక్షాన్నిరా మానవాళికి ప్రాణ భిక్షాన్నిరా మర్రి చెట్టు చెప్పుకొనే ఆవేదన



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గంలో వెలసిన మర్రి చెట్టు ఆవేదన వృక్షాన్నిరా నేను వృక్షాన్నిరా మానవాళికి ప్రాణ భిక్షాన్ని రా సంపద్దురా నన్ను సంపద్దురా ఊరికె ఊపిరి తీయొద్దురా మట్టి తల్లి ఎదను చీల్చుకొని మొలకనైపురుడు బోసుకోని మానవ జాతికి సేవ చేసి మహావృక్షాన్ని గా పేరుపొంది పుట్టేడు కష్టాలకోచుకోని చుట్టములే మీకు నీడనిస్తి అభివృద్ధి పేరుతో ప్రాణాలు తీస్తే కట్టనై కాలిపోతా సంపద్దురా నన్ను సంపుద్దురా ఊరికే ఊపిరి తీయొద్దురా అని రోధిస్తున్నది చరిత్ర కలిగిన మర్రిచెట్టు ఇది ఎక్కడో కాదు బనగానపల్లె నుండి యాగంటి పల్లె వెళ్లే దారిలో సాయిబాబా గుడి ముందర ఉన్న మహోన్నతమైన మర్రిచెట్టు సగటు మనిషి ఆవేదన

## ఇళ్ల స్థలాల మంజూరు కై ఆర్డీఓకు దివ్యాంగులు వినతి పత్రం సమర్పించారు



**బనగానపల్లె ఎప్రిల్ = 02ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె నియోజకవర్గం మండలంలోని దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని నంద్యాల జిల్లా దివ్యంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు అందనం దేవరాజు ఆర్డిఓ కార్యాలయం ఎదుట దివ్యాంగులతో నిరసన తెలిపి ఆర్డిఓ నరేంద్రనాథ్ రెడ్డి గారికి దివ్యాంగులతో కలిసి వినతి పత్రం విచ్చారు తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పట్టణం గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్ల నిర్మాణం చేపట్టాలని ఆయనను కోరారు తదనంతరం ఆర్డీవో గారు మాట్లాడుతూ అర్హులను దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో దివ్యాంగులు అజీజ్ భాష గోపి మా భాష వెంకటేశ్వర్లు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు


## శ్రీకాకుళం జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలి



**మెలియాపుట్టి (ప్రతి నిది )పి. రవికుమార్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02** ఈరోజు మెలి యాపుట్టి మండలం చాపరలో ఏప్రిల్ 02వ తేదీన. గురు వారం సిఐటియు కార్యాలయంలో జరిగి న సమావేశం గిరిజన సంఘం సదస్సులో ముఖ్యఅతిథిగా ఆదివాసి అధికారి రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం. బాబురావు, ఆదివాసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోల సురేంద్ర, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ అశోకు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. అప్పన్న, ఎన్. నారాయణ, ఎన్. మాణిక్యం, ఎస్ లక్ష్మి, సుశీల, తవిటమ్మ, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు. అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ కన్వీనర్ ఎం. బాబురావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలిని డిమాండ్ చేశారు అంతేకాదు గిరిజన భూముల రక్షణ, నాన్ షెడ్యూల్ ప్రాంతాలను షెడ్యూల్ ప్రాంతాలలో కలపడం, అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించడం వంటి అంశాలపై సమావేశం చర్చించడం జరిగింది గిరిజన భూములకు రక్షణ కల్పించాలన్నారు జిల్లాలో సుమారు 16 లక్షలు మంది గిరిజనులు ఉన్నారని వారి సమస్యలు ఎవరితో చెప్పాలన్నారు అంతేకాదు జిల్లాలో ఐటీడీఏ లేకపోవడం వల్ల గిరిజనులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలకు ఐటీడీఏ ఏర్పాటు అత్యవసరమని స్పష్టం చేశారు.

# శ్రీ గొలుగులమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో పాల్గొన్న కంబాల





**జాతర ఉత్సవాలకు 50 వేలు రూపాయలు విరాళం**

**జాతరలో పని చేసిన కళాకారులు, టెక్నీషియన్లకు 50 వేలు రూపాయలు నగదు అందజేత**

**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 02::**కోరుకొండ మండలం బొల్లేదుపాలెం గ్రామంలోని శ్రీ గొలుగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం రాత్రి పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు హారతులు పట్టి పూలమాలతో ఘన స్వాగతం పలికి, సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, పిలుపునిచ్చారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గల్లో విస్తృతంగా ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం కోలాటం బృందంతో కలిసి కోలాటం ఆడారు. జాతర మహోత్సవాలకు 50 వేలు రూపాయలు విరాళం అందించారు. అలాగే జాతర ఉత్సవాల్లో పని చేసిన కోలాటం బృందం, బ్యాండ్ మేళం సభ్యులు, లైటింగ్, ఎలక్ట్రిషన్ పలు కళాకారులు అందరికి కలిపి 50 వేలు రూపాయలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు,కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి గ్రీన్ సిగ్నల్ పర్చూరులో బైక్ ర్యాలీతో సంబరాలు

**పర్చూరు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో పర్చూరులో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రానికి రాజధాని అమరావతే అని మరోసారి దేశం ముందుకు స్పష్టమైంది. రాష్ట్రం యావత్తు అమరావతికి జై కొడుతోంది అని అన్నారు. ఈ నిర్ణయం ద్వారా రైతుల త్యాగాలకు న్యాయం జరిగిందని, ఇది తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టిన చారిత్రాత్మక రోజు అని పేర్కొన్నారు. సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే బైక్ ర్యాలీలో పాల్గొని సుమారు రెండు కిలోమీటర్ల మేర స్వయంగా బైక్ నడిపారు. బొమ్మల సెంటర్‌లో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అంబేద్కర్, ఎన్టీఆర్, రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అమరావతి కోసం వేలాది మంది రైతులు వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని, వారి త్యాగం ఎన్నటికీ మరువలేనిదని ఎమ్మెల్యే తెలిపారు. దీర్ఘకాలంగా సాగిన రైతుల ఉద్యమానికి సెల్యూట్ తెలుపుతూ, గతంలో జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని వ్యాఖ్యానించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర అభివృద్ధి దెబ్బతిన్నదని, రాజధానిపై అనిశ్చితి కారణంగా పెట్టుబడులు తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు



తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,కార్పొరేషన్ డైరెక్టర్లు షేక్ శంషుద్దీన్, కోడూరి శేష బ్రహ్మాచారి , పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు, ఫ్యాక్టరీ శ్రీనివాసరావు, శేఖర్ బాబు , స్థానిక నాయకులు, కూటమి పక్షాల కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## ప్రజాజ్యోతి వార్తకు స్పందన



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండలం పల్లంకుర్రులో ఆర్ అండ్ బీ రోడ్డు ప్రక్కన పంచాయతీ సిబ్బంది వేస్తున్న చెత్తను గురువారం పంచాయి ్తీ అధికారులు తొలగించడం జరిగింది. ప్రజాజ్యోతి దినపత్రికలో వార్తకు స్పందించిన కాట్రేనికోన మండలం అభివృద్ధి అధికారి రాజేశ్వరావు తక్షణమే పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు దీంతో పంచాయతీ సిబ్బంది చట్టం తొలగించడం జరిగింది. ప్రజా జ్యోతి దినపత్రికలో వార్త స్పందన పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఘనంగా రాకెట్ల సుంకులమ్మ దేవి రథోత్సవం



**ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ సుంకులమ్మ దేవి రథోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వై నికీల్ నాథ్ రెడ్డి మరియు రాకెట్ల గ్రామం మాజీ సర్పంచులు ముత్తులూరు అశోక్, నాగరాజు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ నేత ధరణి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు**

**భారీగా తరలివచ్చిన ధరణి యువసేన యూత్**

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి ):** వైసిపి నేత వై ధరణి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాల్లో నిర్వహించి ధరణి యువసేన యూత్ నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో స్థానిక మాచాని సోమప్ప కళ్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుమారుడు వైసిపి నేత ధరణి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధరణి యువసేన యూత్ నవీన్ రెడ్డి, రాజేష్, ఆది, ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ఉచిత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధరణి యువసేన నాయకులు మాట్లాడుతూ, రక్తదానం మహాదానం



అని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి యూత్ నవీన్ రెడ్డి, రాజేష్,గుడేకల్ ఆది, గోపాల్, మారెప్ప, హనుమాపురం పెద్దయ్య,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజధాని అమరావతి చట్టబద్ధతపై హర్షాతిరేకాలు

**మెలియాపుట్టి (ప్రతినిది ) లిపి. రవికుమార్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 02:** మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పిలుపుమేరకు మన ప్రియతమ శాసనసభ్యులు గౌరవ శ్రీ మామిడి. గోవిందరావు(ఎంజీఆర్) గారి ఆదేశానుసారం నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్- నా రాజధాని అమరావతి అనే నినాదంతో మన రాష్ట్రానికి ఏకైక రాజధానిగా మన పార్లమెంటు ఉభయ సభలలో అమరావతి రాజధాని బిల్లుకు ఆమోద ముద్ర వేసిన శుభ సందర్భంగా మెలియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక రాజా వీధిలో సీనియర్ టిడిపి నాయకులు మరియు టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వాహణ కార్యదర్శి) అనపాన రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హర్షాన్ని వ్యక్తం చేస్తూ, అనపాన రాజశేఖర్ రెడ్డి స్వగృహం వద్ద దీపాలు వెలిగిస్తూ,స్థానిక టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలు మహిళలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ సంబరాల్లో భాగంగా



జయహో అమరావతి- జయహో జయహో మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్-మన రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి అని ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఘనంగా సంబరాల్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టుకుంటూ సంబరాలు చేసుకోవడం జరిగినది.

## ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** డోన్ పట్టణం లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో సిపిఐ సీనియర్ కార్యకర్త కొత్తపల్లె మాసూం భాష మరణించారు. వారి భార్య కుటుంబానికి పార్టీ శ్రేయోభిలాషులు ప్రజాసంఘాల నాయకుల సహకారంతో 50 వేల రూపాయలు, 100కేజీ ల బియ్యం అందచేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగనాయుడు జిల్లా కార్యవర్గ సభ్యులు మునిసిపల్ కౌన్సిలర్ పి. సుంకయ్య, జిల్లాకార్యవర్గ సభ్యులు. కే. రాధాకృష్ణ,డోన్ పట్టణ కన్వీనర్ మోట రాముడు, మండల కార్యదర్శి బి. నారాయణ,అబ్బాస్ కోయాలకొండ నాగరాజు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మున్ని యన రామ్మోహన్ జిల్లా నాయకులు పృథ్వీ కుమార్,సిపిఐ చిగురువానిపేట నాయకులు నాజిర్, ఎరుకల శేఖర్,సిద్దు దొరపల్లె నాగరాజు,తదితరులు పోలోగాన్నారులి

## పెనుమల్ల సర్పంచ్ వంక ఏడుకొండలు ఘన సన్మానం



**కాట్రేనికోన** ప్రజాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ కాట్రేనికోన మండలం కాట్రేనికోన సర్పంచ్ ల పదవీ కాలం ముగియనున్న తరుణంలో కాట్రేనికోన మండలం పెనుమల సర్పంచ్ వంక ఏడుకొండలు మరియు ఉప సర్పంచ్ వంగ నాగేంద్రబాబు మరియు వార్డ్ మెంబర్లను పెనుమల్ల గ్రామ ప్రజలు మరియు వివిధ పార్టీల నాయకులు సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వంక లక్ష్మి ఏడుకొండలు మాట్లాడుతూ గత అయదేళ్లుగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించిన అధికారులకు మరియు గ్రామ ప్రజలకు సచివాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు పెనుమల పంచాయతీ సిబ్బంది సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు సోసైటీ అధ్యక్షులు వంగవాసు,మాజీ సర్పంచ్ నెల్లి వెంకట్రావు, బీర సత్యనారాయణ, కొండేటి చినబాబు, చీకురుమెల్లి చక్రధర్,ఎలిపే శంకరు, బడుగు మేర, గుత్తాల చంటి, బడుగు శ్రీను, వంగ సత్యరాజు, కాశీ, పంచాయతీ సిబ్బంది మరియు ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## బద్వేల్ లో 21 22వ తేదీలలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం 7వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** అంధ్ర ప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం కడప జిల్లా 7,వ మహాసభల సన్నాహక సమావేశం బద్వేల్ టౌన్ సుందరయ్య భవన్ నందు జి.శివకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, 21,22,తేదీలలో బద్వేల్ టౌన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం 7,వ జిల్లామహాసభలు రెండు రోజుల పాటు జరగనున్నాయని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.శివకుమార్ వి.అన్వేష్ ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21,వ తేదీ బహిరంగసభ 22,వతేది ప్రతినిధుల సభ జరగనున్నదని మహాసభలకు పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్,నరసయ్య, గుర్రయ్య, సహాయ కార్యదర్శులు సురేష్, రమణమ్మ, వివిద మండలాల అధ్యక్ష కార్యదర్శులు గోవింద్,రమణ, దుర్గమ్మ,ఓబయ్య, స్వప్న,చంద్ర, ఎజ్రా, లాజర్, ఓబయ్య. సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**బాపట్ల ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి పార్లమెంట్ వేదికగా చట్టబద్ధ ఆమోదం లభించడంపై బాపట్ల పట్టణంలో ఘన సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ జరిగింది. పట్టణంలోని చీలు రోడ్డు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జై అమరావతి నినాదాలతో మార్మోగింది. వందలాది మంది కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే బైక్ ర్యాలీగా జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ, అమరావతికి చట్టబద్ధత లభించడం ఐదు కోట్ల ఆంధ్రుల చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ద్వారా ఇది సాధ్యమైందని, ఇది అన్యాయంపై ధర్మం గెలిచిన దానికి నిదర్శనమని అన్నారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి కీలకమని కొనియాడారు. అలాగే నారా లోకేష్ యువతను చైతన్యపరిచిన పోరాటం అభినందనీయమని తెలిపారు.



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)**కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా ప్రకటించడంలో సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి లోకేశ్ నేతృత్వంలో రాష్ట్ర ఎంపీల బృందం ప్రధానిని కలిసి ధన్యవాదాలు తెలిపినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పార్లమెంటు ఉభయ సభల్లో ఈ బిల్లు ఆమోదం పొందడంపై ఎంపీలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా అమరావతిని రాజధానిగా మార్చలేరని ఉదయ్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** ప్రతినిధి. బోర శివారెడ్డి కాకినాడ రూరల్ సర్పవరంలో మేక మాంసం విక్రయాల్లో జరుగుతున్న భారీ మోసం వెలుగులోకి వచ్చింది. తక్కువ ధరకు మేక మాంసం అందిస్తామనే నెపంతో కొందరు వ్యాపారులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. మేక మాంసంలో బీఫ్ (గొడ్డు మాంసం) మరియు చనిపోయిన మేకల మాంసం కలిపి అమ్ముతున్న దుకాణదారుడిని మేక మాంసం వర్తక సంఘం సభ్యులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పూల మార్కెట్ సమీపంలోని దుకాణంలో తనిఖీ చేయగా ఈ కల్తీ భాగోతం బయటపడింది. నిందితుడిని గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్‌కు అప్పగించారు. ఇలాంటి మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని వర్తక సంఘం హెచ్చరిస్తరు

## ఎమ్మిగనూరులో రాజకీయ అరంగేట్రనికి అడుగులు వేయనున్న ధరణి రెడ్డి.



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి):**స్థానిక పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ లో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుమారుడు ధరణి రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా తల సేమియా గర్భిణీ స్త్రీల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ధరణి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ధరణి యువసేన నాయకులు మాట్లాడుతూ ధరణి రెడ్డి చేసే సేవ కార్యక్రమలకు ఎమ్మెల్యే పదవి చిన్నది అని,సేవ కార్యక్రమలలో గాని, రాజకీయలో గాని ధరణి రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట తప్పాడు అని ధరణి యువసేన నాయకులు రాజేష్ అన్నారు. మునుముందు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎమ్మిగనూరులో చేస్తామని వారు తెలిపారు. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కుమారుడు ధరణి రెడ్డి రాజకీయ అరంగేట్రానికి అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తుందిని పుర ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గుడికల్ రెడ్డి యూత్ యువసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా అమరావతి విజయోత్సవాల దీపోత్సవ కార్యక్రమం.




**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి )** ఆళ్ళగడ్డ నియోజక వర్గం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే చారిత్రాత్మక నిర్ణయం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఈ రోజు సాయంత్రం దీపాలు వెలిగిస్తూ అమరావతి విజయోత్సవాలను ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఘనంగా నిర్వహించారు.

**"నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ -- నా రాజధాని అమరావతి" అనే నినాదాలు పలికారు.**

ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాజధాని కోసం ఎదురుచూస్తూ, పోరాటం చేస్తూ వచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించే ప్రయత్నం చేసి, ఆంధ్రప్రదేశ్‌కు స్థిరమైన రాజధాని లేకుండా చేసిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వం గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సంకల్పంతో అమరావతిని తిరిగి ఒకే రాజధానిగా నిలబెట్టడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.ప్రత్యేకంగా అమరావతి రైతులు, మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ చూపిన పట్టుదల, పోరాట స్ఫూర్తి ఈ విజయానికి ప్రధాన కారణమని మల్లయ్య గారు తెలిపారు. శాంతియుతంగా పోరాడిన రైతుల త్యాగాలకు ఇది దక్కిన న్యాయం అని అన్నారు.ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ పండుగ రోజు అని, ఇకపై రాబోయే తరతరాలకు అమరావతి అభివృద్ధి మరియు సంక్షేమానికి రెండు కళ్లుగా నిలుస్తుందని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే బ్రాండ్‌గా అమరావతి రూపుదిద్దుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆనందాన్ని ప్రజలతో కలిసి పండుగలా జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ , కేంద్ర హోం శాఖ మంత్రి శ్రీ అమిత్ షా మద్దతుతో, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, బావికాడ గుర్రప్ప, దుర్వేసుల రవికృష్ణ, దూలం మెగా చైతన్య, మంగమ్మగారి ప్రసాద్, మైలారు శ్రీనివాసులు, కొండపేట వీరయ్య, కేశవ తదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు.

## అమరావతి బిల్లు పాస్



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి)** ఆళ్లగడ్డ నియోజక వర్గంలో అమరావతి బిల్లు పాస్ అయిన సందర్భంగా, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ పట్టణంలో టిడిపి కార్యకర్తలు భూమా అభిమానుల బాణాసంచా పేల్చి అనంతరం కేక్ కట్ చేసి, సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి మంత్రి నారా లోకేష్ గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఆళ్లగడ్డ టిడిపి నాయకులు భూమా అభిమానుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బద్వేలు లోవ్యవసాయ కార్మిక సంఘం 7,వ జిల్లా మహాసభలు



**గోపవరం ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి న్యూస్)** అంధ్ర ప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం కడప జిల్లా 7,వ మహాసభల సన్నాహక సమావేశం బద్వేల్ టౌన్ సుందరయ్య భవన్ నందు జి.శివకుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, 21,22,తేదీలలో బద్వేల్ టౌన్ నందు వ్యవసాయ కార్మిక సంఘం 7,వ జిల్లామహాసభలు రెండు రోజుల పాటు జరగనున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.శివకుమార్ వి.అన్వేష్ ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21,వ తేదీ బహిరంగసభ 22,వతేది ప్రతినిధుల సభ జరగనున్నదని మహాసభలకు పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా సన్నాక సమావేశంలో మహాసభ కరపత్రం విడుదల చేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్,నరసయ్య, గుర్రయ్య, సహాయ కార్యదర్శులు సురేష్, రమణమ్మ, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు గోవింద్,రమణ, దుర్గమ్మ,ఓబయ్య, స్వప్న, చంద్ర,ఎజ్రా, లాజర్, ఓబయ్య. సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## అమరావతి రాజధాని ఆమోదం చారిత్రాత్మకం

**: కలెక్టర్ వినోద్ కుమార్**



**బాపట్ల ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బౌద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించడం చారిత్రాత్మక ఘట్టమని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ అన్నారు. బాపట్లలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, బెలూన్లు ఎగరవేసి ఆనందాన్ని పంచుకున్నారు. జై అమరావతి నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అమరావతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచే రాజధానిగా అవతరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతమని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్ సింగ్, జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారి శ్రీనివాస్, సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర సలహాదారులు రాంకమల్, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**జి.కొండూరు:(ఏప్రిల్ 02,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి. కొండూరు మండల పరిధిలోని కుంటముక్కల గ్రామంలో తెలుగు దేశం పార్టీ యువ నాయకులు సహకార సొసైటీ చైర్మన్ సుఖవాస శ్రీహరి తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి లంక నాగేశ్వరావు( నాని) తెలుగుదేశం యువ నాయకులు లింగాల కోటి యువతకు క్రీడలలో పాల్గొనటం వల్ల శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కలిగించాలన్న ఉద్దేశంతో మార్చి 15 నుండి క్రికెట్ టోర్నమెంట్ క్రీడలను ప్రారంభించారు ఈ క్రీడలకు మూడు జిల్లాల నుండి క్రీడాకారులు హాజరుకాగ ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా కృష్ణాజిల్లా ఏలూరు జిల్లా నుండి క్రీడాకారులు హాజరు కాగా క్రీడాకారులకు ప్రథమ బహుమతిగా 30,000 రూపాయలు ద్వితీయ బహుమతిగా 20000 రూపాయలు తృతీయ బహుమతిగా 10000 రూపాయలను ప్రకటించారు నిర్వాహకులు ప్రకటించారు గురువారం 2 తేదీ జట్టులు ఫైనల్ పోటీలో ఉండగా మొదటి బహుమతి సాధించిన విజయవాడ సిసి జట్టు కు వాస శ్రీహరి చేతుల మీదగా 30,000 బహుమతి అందజేశారు అలాగే రెండో బహుమతి సాధించిన కుంటముక్కల గ్రామానికి చెందిన క్రీడాకారులకు 20వేల రూపాయల బహుమతిని లంక నాగేశ్వరావు నాని చేతుల మీదుగా బహుమతులను అందజేశారు మూడవ బహుమతి మడి చర్ల చెందిన క్రీడాకారులకు పదివేల రూపాయలను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా శ్రీహరి లంక నాగేశ్వరావు లింగాల కోటి మాట్లాడుతూ ప్రతి యువత క్రీడలకు ఆసక్తి సోపాలన్నారు క్రీడల వల్ల శరీర దారుణ్యంతోపాటు ఆరోగ్యం కలగటమే కాకుండా మానసిక ఉల్లాసం కలుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు గ్రామ ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. యువత క్రీడల్లో రాణించాలని మానసిక ఉల్లాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి విద్యార్థిని క్రీడా రంగానికి ప్రోత్సహించాలని వారు కోరారు.

## అందరి సహకారంతో సుపరిపాలన అందించాను

**సన్మాన గ్రహీత చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేశ్**



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు లో సర్పంచ్ సురేష్ ను గురువారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ల పదవీ కాలం నేటి తో ముగియనున్న తరుణంలో కాట్రేనికోన మండలం చెయ్యేరు సర్పంచ్ చెల్లి సురేష్, ఉప సర్పంచ్ సీఎం, వార్డ్ మెంబర్లను చెయ్యేరు గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చెల్లి సురేష్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా గ్రామాన్ని సుపరిపాలన దిశగా నడిపేందుకు సహకరించిన అధికారులకు, గ్రామ ప్రజలకు సచివాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. చెయ్యేరు పంచాయతీ సిబ్బంది సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సచివాలయం సిబ్బంది మరియు ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు రక్షణ కల్పించండి. జేపసీ జాయింట్ యాక్షన్ కమిటీ




**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది జి.మదుసుదన్ రెడ్డి** ఆళ్లగడ్డ పట్టణంలో జేఏసీ కార్యాలయంలో, జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ ఆళ్లగడ్డ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ రుద్రవరం మండలం నక్కల దీన్నే గ్రామంలో షేక్ దస్తగిరి భాష అతని భార్యపై అదే గ్రామానికి చెందిన ఇరిగెల సుభాష్ రెడ్డి, ఇరిగేల ధనలక్ష్మి, ఇరిగేల మద్దిలేటిరెడ్డి, ఇరిగేలా తొలిసమ్మ, ఇరిగేలా అంకాలమ్మ అనేవారు బాధితుల ఇంటిపక్కనే ఉంటూ వీరిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దాడికి కూడా పాల్పడుతూ కులం పేరుతో దూషిస్తు దుర్భాషలాడుతున్నారన్నారు. వీరికి న్యాయం చేయాలన్నారు పోలీసు వారికి అనేకమార్లు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి నరసయ్య యాదవ్ లు పాల్గొని వీరికి న్యాయం జరిగే వరకూ తాము పోరాటం చేస్తామన్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ (2026) శిక్షణ కార్యక్రమం నిర్వహణ



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 2** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని యోగి వేమారెడ్డి సత్రం నందు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ (2026) శిక్షణ కార్యక్రమంను నేడు నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ బిజెపి బి మఠం మండల కార్యకర్తలకు సైద్ధాంతిక స్పష్టత, సంస్థాగత బలోపేతం మరియు సేవా భావాన్ని పెంపొందించడానికి పలు అంశాలపై కార్యకర్తలకు విస్తృత అంశాలను ఈ శిక్షణా కార్యక్రమం లో రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కార్యకర్తలకు అవగాహన పెంపొందించారు.ఈ అభియాన్ ద్వారా అంత్యోదయ సిద్ధాంతం, సమగ్ర మానవతావాదం, మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై నేతలు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు బిజెపి ఓ బి సి మోర్చా అధ్యక్షులు సారే రామనాయుడు , కార్యకర్త బ్రహ్మయ్య మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రమణీయంగా హనుమాన్ శోభయాత్ర.........



**హోళగుంద, ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి న్యూస్: –** మండల కేంద్రం హోళగుందలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం బాలాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రారంభమైన వీర హనుమాన్ శోభాయాత్ర రమణియంగా సాగింది.హనుమాన్ శోభయాత్ర కాషాయ పథాకాల మధ్య వైభవంగా సాగింది. బాలాంజనేయ స్వామి మిత్రమండలి సభ్యులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్ దళ్ నాయకుల ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర హోళగుంద పురవీధుల గుండా జై శ్రీరామ్ నినాదాలతో దద్దరిల్లింది. సాంప్రదాయం, సాంస్కృతిక కార్యక్రమాలకు నిలయము అయినా భారతదేశంలో ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా హనుమాన్ జయంతి శోభాయాత్రను గోరువయ్యల నృత్యం, నందికోలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహించారు. అనంతరం బాలాంజనేయ స్వామి దేవాలయం ఆవరణ నందు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.అదేవిధంగా ఊరేగింపు కార్యక్రమానికి సహకరించిన పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డి,ఎస్,పి వెంకటరామయ్య,, ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి,డివిజన్ పరిధిలోని సి,ఐ లు, హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్, ఆధ్వర్యంలో డ్రోన్, బాడీ ఓన్ కెమెరాలతో పోలీస్ సిబ్బందితో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# అంబరాన్ని అంటిన సంబరాలు!

**అమరావతికి గ్రీన్ సిగ్నల్!...**

**రేఖపల్లిలోరంగవల్లులతో సంబరాలు!...**





**వి.ఆర్.పురం,ఏప్రిల్ 2 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంట్ ఉభయసభలు ఏకగ్రీవంగా ఆమోదించిన నేపథ్యంలో! వరరామచంద్రాపురం, రేఖపల్లి హెడ్ క్వాటర్ లో డ్వాక్రా మహిళలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. వసుంధర గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా బుక్ కీపర్,అనిత, మాట్లాడుతూ, రాష్ట్రానికి రాజధాని అమరావతే అనిమరోసారి దేశంముందుకు రావడం,స్పష్టమైందని హార్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంయావత్తు అమరావతికి జైకొడుతోందని అన్నారు.ఈ నిర్ణయ ద్వారా ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగిందని, స్పష్టంచేశారు.ఇది తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టిన చారిత్రాత్మక రోజుని పేర్కొన్నారు.సంబరాల్లో భాగంగా ప్రతీ గడపలో కోవత్తులు వెలిగించి హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు.అనంతరం అంబేద్కర్, ఎన్టీఆర్,విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.అమరావతి కోసంవేలాది మంది రైతులు వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని వారిత్యాగం ఎన్నటికీ మరువలేనిదని తెలిపారు. దీర్ఘకాలంగా సాగిన రైతుల ఉద్యమానికి సెల్యూట్ తెలుపుతూ,గతంలో జరిగిన ఘటనలు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని వ్యాఖ్యానించారు.మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర అభివృద్ధి దెబ్బతిన్నదని, రాజధానిపైఅనిశ్చితి కారణంగా పెట్టుబడులుతగ్గాయని తెలిపారు. ప్రస్తుతంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దూరదృష్టితో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేసేదిశగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.ఈ బిల్లుకు మద్దతు తెలిపిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.వెలుగు కార్యాలయ సిబ్బంది. డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా!..

**గతంలో ఇక్కడ ప్రభుత్వ వైద్యుడి విధులు!..**

**అద్భుత నిర్ణయానికి పలువురి ప్రశంసలు!..**

**కొత్తూరు గ్రామంలో మానవత్వం చాటిన సేవాభావం!..**

**డాక్టర్. సుందర్ ప్రసాద్!..**





**వి.ఆర్.పురం,ఏప్రిల్ (ప్రజాజ్యోతి ప్రతినిది)**మండలంలొ శ్రీరామగిరి పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఒకహృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కెచ్చేల భీమారెడ్డి, కుమార్తె అపర్ణ,ఆడుకుంటూ కింద పడటంతో నడుమువిరగడంతో దాతలుకోసం ఎదురుచూస్తూన్నా విషయం తెలుసుకొని ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవని మరోసారి నిరూపించారు. ఒకప్పటి స్థానిక ప్రభుత్వ వైద్యుడుగా పనిచేసిన డాక్టర్ సుందర్ ప్రసాద్,మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన కెచ్చేల బీమారెడ్డి, కుమార్తె ఇటీవల ప్రమాదానికి గురైనవిషయం తెలిసిందే.ఈ ఘటనగ్రామంలో విషాదాన్ని నింపింది. ఈవార్తను పత్రికల ద్వారా తెలుసుకున్న డాక్టర్,సుందర ప్రసాద్,వెంటనే స్పందించి తనమానవత్వాన్ని చాటుకున్నారు. గతంలోరేఖపల్లి వైద్యులుగా(మెడికల్ ఆఫీసర్ గా) ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలందించారు. ఆయనకు, స్థానిక ప్రజలతో ఉన్నఅనుబంధం ఇంకాచెదరలేదు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని భావించిన ఆయన, తన మిత్రుల సహకారంతో రూ.5,000/- రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సహాయం తక్షణ వైద్య ఖర్చులకు ఉపయోగపడుతుందని భావించి, ఆలస్యం చేయకుండా పంపించిన ఆయన చర్యను గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేయకపోయినా,పాత అనుబంధాన్ని గుర్తుంచుకుని స్పందించిన ఆయన ఉదారతకు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదంగురించి కొన్ని పత్రికల్లో వచ్చిన కథనం ద్వారా తెలుసుకున్న ఆయన, వెంటనే చర్యలు తీసుకుని తన మిత్ర బృందం ద్వారా సొమ్ము ను బాధిత కుటుంబానికి చేరవేశారు.ఈ సందర్భంగా కెచ్చేల బీమారెడ్డి,కుటుంబ సభ్యులు వైద్యుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో అండగా నిలిచిన ఆయన సేవా భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామపెద్దలు అభిప్రాయపడ్డారు.గతంలో ఇక్కడ ఎంతోమందికి అండగా నిలిచిన విషయం విదితమే!..

# ముత్యాల సిద్ధార్థ్ దశదినకర్మకు తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు!..



**వి.ఆర్.పురం. ఏప్రిల్ 02:(ప్రజాజ్యోతి ప్రతినిధి)** రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బి.సి, సెల్ అధ్యక్షుడు,పార్టీ నిబద్ధత గల నాయకులు కీ.శే. ముత్యాల సిద్ధార్థ్ దశదినకర్మ కార్యక్రమంనేడు గురువారం వి.ఆర్. పురం మండలం వడ్డిగూడెం గ్రామంలో అత్యంత భావోద్వేగపూరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మరియు మండల స్థాయి తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనకు ఘన నివాళులర్పించారు.నివాళు లర్పించిన ముఖ్య నాయకులు సిద్ధార్థ్ (సిద్దు )చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినవారిలో వి.ఆర్.పురం మండల టీడీపీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు మరియు అనుబంధ విభాగాల ప్రతినిధులు ఉన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,సిద్ధార్థ్ మరణం కేవలం ఆయన కుటుంబానికే కాకుండా,రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీకి, ముఖ్యంగా,బి.సి,సామాజిక వర్గానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ కోసం అంకితభావంతో పని చేసిననాయకుడు సంతాప సభలో నాయకులు సిద్ధార్థ్ సేవలను కొనియాడారు.క్రమశిక్షణ కలిగిన నాయకుడు,పార్టీఅభివృద్ధి కోసం, కార్యకర్తల సంక్షేమం కోసం సిద్ధార్థ్ నిరంతరం శ్రమించారని గుర్తు చేసుకున్నారు.

**బి.సి,లగొంతుక:** బీసీ సెల్ అధ్యక్షుడిగా వెనుకబడిన వర్గాల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.

**ప్రజల మనిషి:** వడ్డిగూడెం గ్రామస్తులతోనే కాకుండా, నియోజకవర్గవ్యాప్తంగా అందరితో కలుపుగోలుతనం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. కుటుంబానికి అండగా ఉంటాం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు, పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు మరియు సిద్ధార్థ్ స్నేహితులు , గ్రామస్తులు పాల్గొని ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు.ఒక యువ నాయకుడిని కోల్పోవడం బాధాకరం. సిద్ధార్థ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చేనిజమైన నివాళి.మండల పార్టీ నాయకులు అన్నారు.

# విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వైభవంగా వీరహనుమాన్ విజయయాత్ర



**గుంతకల్లు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయయాత్ర భారీ బైక్ ర్యాలీ గురువారం గుంతకల్లు పట్టణంలో వైభవంగా నిర్వహించారు. హనుమం తుడు మనోబలంతో, అపారమైన శక్తితో, గాలికి సమానంగా సంచరించే మహా వీరుడు. ఆయన రామభక్తు డిగా రామకార్యానికి తన జీవితాన్ని అంకితం చేసి ధన్యుడైన మహనీయుడు. ఆ మహావీరుడి స్ఫూర్తితో యువ తను భక్తి మరియు దేశభక్తి వైపు మళ్లించడం కొరకు ఈ విజయయాత్ర ను నిర్వహించా రు. ఈ భారీ బైక్ ర్యాలీ గుంతకల్లు లోని బీరప్ప గుడి సర్కిల్ వద్ద నుండి ప్రారంభమై కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాల యం వరకు ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటకల్ ఇంచార్జ్, గౌరవనీయ ఎమ్మెల్యే గారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గారు హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ లో వివిధ పట్టణాల నుండి వచ్చిన భక్తులు, హిందూ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సేవా ప్రముఖ్ రామ్మూర్తి, గుంతకల్లు పట్టణ కార్యదర్శి కే. రఘురాం, సహాయ కార్యదర్శి చెక్కా జగన్, రాష్ట్ర ప్రముఖ్ ధర్మ ప్రసాద్, గద్వాల ప్రతాప్, జిల్లా మాతశక్తి సమీక్షక పద్మ, గుంతక ల్లు పట్టణ మాతశక్తి సంయోజక్ గద్వాల్ మధుమతి, కవిత , మోహన్ నాయుడు మరియు వివిధ పార్టీ నాయకులు జిలకర విక్రమ్, అఖిల్ నాయుడు, కొలిమి రామాంజ నేయు లు, విజయలక్ష్మి, ఎం. రామాంజన యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## రంప యర్రంపాలెం గ్రామ మహిళ భజన బృందానికి కంబాల 50 వేలు రూపాయలు విరాళం



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 02 ::** గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన మహిళ భజన బృందానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 50,000 రూపాయలు విరాళం అందించారు. రంప యర్రం పాలెం గ్రామానికి మహిళ భజన బృందం సభ్యులుఇటీవలే కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి భజన చేయడానికి కావలసిన సామాగ్రి కొనుగోలు కోసం సహాయం అందించాలని కోరారు. స్పందించిన ఆయన 50,000 రూపాయలు విరాళం అందించారు. భజన బృందసభ్యులు ఆ నగదుతో సౌండ్ సిస్టం, మైకులు, డోలాలు, తదితర భజన సామాగ్రిని కొనుగోలు చేశారు. వాటిని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు శుక్రవారం రాత్రి ప్రారంభించారు. వారిని భజన బృందం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, గ్రామస్తులు, భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపూడిలో ఘనంగా సీతారామ కళ్యాణం



**తాళ్లపూడి, ఏప్రియల్ 2, ప్రజాజ్యోతి న్యూస్** వెన్నెల్లో ఒంటిమిట్టలో సీతారామ కళ్యాణం జరుగుతున్న సమయంలోనే తాళ్లపూడి గీతాభవనం ప్రాంగణంలో సీతారామ కళ్యాణం జనరంజకంగా జరిగింది. సీతారాముల కళ్యాణం పగటిపూట జరిగినందున తాను చూడలేక పోయానని సీతారాముల కల్యాణాన్ని చూసే భాగ్యాన్ని ప్రసాదించమని చంద్రుడు చేసిన విన్నపాన్ని విన్న శ్రీరాముడు చైత్ర పౌర్ణమి వెన్నెల్లో సీతారామ కళ్యాణం చూసే భాగ్యాన్ని చంద్రునికి ప్రసాదించిన కారణంగా వెన్నెల్లో సీతారామ కళ్యాణం బహుళ ప్రాచుర్యం పొందిందని టి.టి.డి.హిందూ ధర్మప్రచార పరిషత్ సభ్యులు పరస రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన కళ్యాణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.పుల్లా సాయిబాబా శ్రీమతి పార్వతి దంపతులచే కల్యాణోత్సవాన్ని పరస రవికుమార్ జరిపించారు. ప్రతీ ఏటా ఒంటిమిట్ట రామాలయంలో కల్యాణం జరిగే రోజునే తాళ్లపూడి గీతాభవనం ప్రాంగణంలో సీతారామ కళ్యాణం నిర్వహించాలని తీర్మానించినట్టు మహిళా భక్త బృందం తెలిపారు

## రంగవల్లులు దీపాల వెలుగుల్లో మెరిసిన తహసిల్దార్ కార్యాలయం

**అమరావతి చట్టబద్ధతపై బాపట్లలో ఘన సంబరాలు**



**బాపట్ల ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అమరావతి రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత పొందిన తరుణంలో బాపట్ల తహసిల్దార్ కార్యాలయం సంబరాల వేదికగా మారింది. కార్యాలయం ప్రాంగణం రంగవల్లులు, దీపాల వెలుగులతో కళకళలాడింది. జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ పిలుపుమేరకు నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ సందర్భంగా తహసిల్దార్ సలీమా కేకు కోసి సిబ్బందికి నోరు తీపి చేశారు. అనంతరం 'జై అమరావతి' నినాదాలతో కార్యాలయం మారుమోగింది. సిబ్బంది అంతా ఏకస్వరంతో సంబరాలు జరుపుకోవడం విశేషంగా నిలిచింది. అమరావతి రాజధాని నిర్ణయం చారిత్రాత్మకమని, రాష్ట్ర అభివృద్ధికి నాంది పలుకుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## మతసామరస్యానికి వేదికైన హనుమాన్ శోభాయాత్ర

**టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ పంపిణీ**



**హోళగుంద ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి న్యూస్-** హోళగుంద మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో పాటు మతసామరస్యానికి అద్దం పట్టింది.టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు ముస్లిం మైనారిటీ యువకులు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ వేడిని సైతం లెక్కచేయకుండా యాత్రలో సాగుతున్న వేలాది మంది భక్తులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేస్తూ అబ్దుల్ సుబాన్ తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ సుబాన్ మాట్లాడుతూ పండుగలు ఏవైనా, మనం అందరం భారతీయులమని,కలిసి మెలిసి ఉండటమే మన సంస్కృతి అని అన్నారు. హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు సేవ చేయడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు.మతం ఏదైనా మానవత్వం ఒక్కటే అనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పిందని, టిడిపి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్ ను, మైనార్టీ యువకులను స్థానిక ప్రజలు, భక్తులు మరియు వివిధ వర్గాల నాయకులు కొనియాడారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందించడమే కాకుండా,భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు శాలి.మహబూబ్ బాషా,సలీం, కుడ్లూరు సుబాన్,తాహెర్,నాసిర్,వలి బాషా, అమాన్,అనాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాత పట్నం** లోక్‌సభలో అమరావతి బిల్లు ప్రవేశం,రాష్ట్ర అభివృద్ధికి కీలక అడుగు - ఎమ్మెల్యే ఎంజీఆర్ అమరావతి మాస్టర్ ప్లాన్‌పై వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మౌలిక వసతులు, ఉపాధి అవకాశాల్లో భారీ పురోగతి ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి అభివృద్ధి లక్ష్యం.లోక్‌సభలో అమరావతి బిల్లు ప్రవేశపెట్టడం రాష్ట్ర చరిత్రలో కీలక ఘట్టమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి రాష్ట్రానికి ఒకే పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకుంటుందని, ఇది కేవలం రాజధాని నిర్మాణం మాత్రమే కాకుండా సమగ్ర అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా వేల ఎకరాల్లో ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధమైందని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్, ప్రభుత్వ భవనాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇప్పటికే పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయని, వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు అమలు అవుతున్నాయని వివరించారు. ముఖ్యంగా జాతీయ రహదారులతో అనుసంధానం, ఎక్స్‌ప్రెస్‌వేలు, రైల్వే కనెక్టివిటీతో అమరావతిని ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. అమరావతి అభివృద్ధితో ఐటీ, పరిశ్రమలు, విద్యా మరియు వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని, లక్షలాది ఉపాధి అవకాశాలు యువతకు కల్పించబడతాయని తెలిపారు.రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఇది ప్రధాన శక్తిగా మారుతుందని అన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడి, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.భవిష్యత్ తరాలకు ఒక గొప్ప రాజధానిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సహకారంతో అమరావతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే నమ్మకం వ్యక్తం చేశారు.ఈ మీడియా సమావేశంలో







పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి

**- బహుజన సమాజ్ పార్టీ డిమాండ్**
**కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

**ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని మరియు పశ్చిమ గోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం పెద్ద పేట గ్రామంలో జరిగిన సంఘటనలో భాగంగా 42 మంది దళిత క్రైస్తవులపై కేసును ఎత్తివేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి రాష్ట్ర నాయకులు మంచాల లక్ష్మీనారాయణ, కర్నూలు జిల్లా ఇంచార్జ్ గాడి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు నిరాకరించడం అనేది తీవ్ర అన్యాయం అని బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. భారతదేశంలో అమలులో ఉన్న రాజ్యాంగంలో (షెడ్యూల్డ్ క్యాస్ట్) ఆర్డర్, 1950 కారణంగా క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సీ హోదా నిరాకరించబడటం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని పార్టీ అభిప్రాయపడింది. మతం మారినా దళితులపై సామాజిక వివక్ష మారడం లేదని, ఈ విషయాన్ని రంగనాథ మిశ్రా కమిషన్ కూడా స్పష్టంగా సూచించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో, దళిత క్రైస్తవులకు వెంటనే ఎస్సీ హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని బహుజన సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే, పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గము ఆకివీడు మండలము పెద్దపేట గ్రామంలో జరిగిన ఘటనను పార్టీ తీవ్రంగా ఖండించింది. శ్రీరామ నవమి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు గారు బొంతలమ్మ దేవాలయానికి వెళ్లి అక్కడ శ్రీరాముని దేవాలయం నిర్మిస్తామని చెప్పి, అక్కడి దళిత క్రైస్తవులతో గొడవకు దిగడం తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొంది. ఈ ఘటనలో బాధితులైన దళిత క్రైస్తవులపైనే కేసులు నమోదు చేయడం అన్యాయం అని, వెంటనే ఆ కేసులను ఉపసంహరించుకోవాలని, అసలు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి మరియు బొంతేలం దేవాలయం గొడవలో 42 మంది దళిత క్రైస్తవుల పైన నమోదు చేసిన కేసును ఎత్తి వేయాలని



డిమాండ్ చేస్తూ కలెక్టర్ మెమోరెండం ఇచ్చే కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్చార్జ్ గాడి అరుణ్ కుమార్, కర్నూలు జిల్లా సలహాదారు సుంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగయ్య, కర్నూలు జిల్లా సిటీ కన్వీనర్ సాధిక్ భాష, ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంధ్రి బంగారప్ప, ఆదోని నియోజకవర్గం అధ్యక్షులు భాష అమిలీవాలా ఫయాజ్ భాష, కర్నూలు నియోజకవర్గం అధ్యక్షులు మధుకర్, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ నాగన్న, జిల్లా బిఎస్ఎఫ్ నాయకులు హనుమన్న, ఈరేష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

# మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా





**దువ్వూరు, ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం లోని చల్లబసాయపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని గురువారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు.పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొని ఎమ్మెల్యే డప్పులు మోగిస్తూ, పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. గ్రామమంతా ఉత్సహంతో నిండిపోయి, ప్రజలు తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. సచివాలయ భవనం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ. 43.06 లక్షల వ్యయంతో నిర్మించబడింది. గ్రామ ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు,ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.సందర్శనలో భాగంగా గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని ఓపికగా విన్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంక్షేమం, గ్రామ అభివృద్ధి తన ముఖ్య లక్ష్యమని,ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యే గారిని పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇడమడక గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.సీసీ రోడ్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించబడింది. ఈ రహదారి ద్వారా గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు, గ్రామ అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని.అదే విధంగా ఎమ్మెల్యే గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు సచివాలయ సిబ్బందిని శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,తహసీల్దార్ సంజీవ రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఈవోపిఆర్డీ హరికృష్ణ,పంచాయతీ రాజ్ ఎఈ సుబ్రహ్మణ్యం కాంట్రాక్టర్ సంఘన హరినాథ్ రెడ్డి,ముద్దం వెంకట రమణ ముద్దం వెంకటేశ్వర్లు,కారపు రెడ్డి సంజీవ రెడ్డి,తాటి శ్రీను, సర్పంచ్ లు చంద్ర కళావతి,నరసమ్మ మరియు వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరావతి రాజధాని గా బిల్లు ఆమోదంతో కంబదూరులో సంబరాలు

**కంబదూరు ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** అమరావతి రాజధాని కేంద్రంగా ప్రకటిస్తూపార్లమెంట్ ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గం, కంబదూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, ఆధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి టపాసులు పేల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మాజీ ఉపసర్పంచ్ షఫీ, యంగ్ ఇండియా భాష, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ,గ్రామ కమిటీ అధ్యక్షులు గాజుల మారుతి, వార్డ్ నెంబర్ నాగరాజు, చెక్ పోస్ట్ రవి, రాళ్లపల్లి రామకృష్ణ, ఆటో రాజు, డ్రైవర్ నారాయణ స్వామి, ముత్యాలు, కుమార్, డీలర్ శీన, సెల్ పాయింట్ మొహమ్మద్, మహబూబ్ పిరా, టిడిపి నాయ కులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఒకే రాష్ట్రం ఒకే రాజధాని. అమరావతి అజేయం...

**బాణాసంచా వెలుగుల్లో విరజల్లిన సంబరాలు....**
**ఉత్సవాల్లో పాల్గొన్న సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్**
**చింతూరు మండల కూటమి నాయకులు హర్షం**




**చింతూరు ఏప్రిల్. 2 ప్రజాజ్యోతి** చింతూరు మండల కేంద్రంలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం అత్యంత శుభ పరిమాణం అని సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ హర్షం వ్యక్తం చేస్తూ ఇది రాష్ట్ర ప్రజలంతా గర్వంగా సంబరాలు చేసుకోవాల్సిన సమయమని చింతూరు మండల కూటమి నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇకపై రాజధానిగా అమరావతి అజేయంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అమరావతి బిల్లుకు మద్దతు తెలియజేసిన ప్రధానమంత్రి కి మరియు హోం మంత్రికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వర్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలో టిడిపి కార్యాలయం నుండి అంబేద్కర్, ఇందిరా రాజీవ్ సెంటర్ల మీదుగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా ఆంధ్రుల రాజధాని అమరావతి అని నినాదాలు చేశారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, ఎండి జహంగీర్, ఇ ల్లా చిన్నారెడ్డి, ఓ రామారావు చౌదరి, మార్కెట్ కమిటీసభ్యుడు, పి సాలమన్ రాజు, క్లస్టర్ఇంచార్జ్ నరసింహారావు, జనసేన నాయకులు పేయ్యాల నాగేశ్వరరావు, మహిళా మండల అధ్యక్షురాలు మంగవేణి, ఎస్టి సెల్ అధ్యక్షులు తుర్రం ముత్తయ్య, కట్ట శంకర్, ఎండి రియాజ్, జగదీష్, ఎస్ కే జానీ, జనసేన నాయకులు బిడే సతీష్, బిజెపి మండల అధ్యక్షులు బట్ట లక్ష్మణరావు, చిట్టిబాబు, ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కొండాపురంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**దొర్నిపాడు. ప్రజాజ్యోతి మార్చి 02. ( టి.అఖిల్ రిపోర్టర్ )** దొర్నిపాడు మండలంలోని కొండాపురం గ్రామంలో మజ్జిగ చలివేంద్రాన్ని భూమా అఖిల ప్రియ జన్మదినం సందర్భం గా. ఆ పార్టీ సీనియర్ నాయకుడు చావ్వ శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రజల దాహన్ని తీర్చడానికి ఈ మజ్జిగ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు. ఆ పార్టీ సీనియర్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సంఘం అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ నీటి సంఘం ప్రెసిడెంట్ పాల్గొన్నారు

## సర్పంచ్ పదవి ఎంతో సంతృప్తినిచ్చింది

## చిర్రి జగదంబ



**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)**జీలుగుమిల్లి సర్పంచ్‌గా పనిచేసిన ఐదేళ్ల కాలం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని చిర్రి జగదంబ అన్నారు. గురువారంతో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద అభినందన సభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి పి. అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సర్పంచ్ జగదంబను, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదంబ మాట్లాడుతూ తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.

**అంతర్గత డ్రైనేజీలు:**
గ్రామంలో మురుగునీటి పారుదల పలు చోట్ల సౌకర్యాలను మెరుగుపరిచారు.

**సి.సి. రహదారులు:**
రాకపోకలకు ఇబ్బంది లేకుండా పలు చోట్ల సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టారు.

**తాగునీటి సౌకర్యం:**
తాగునీటి ఎద్దడి కలగకుండా కొత్త నీటి ట్యాంకులను నిర్మించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో తనకు సహకరించిన వార్డు సభ్యులకు, ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యులు కూడా తాము అందించిన సేవలు సంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి. అశోక్, నాయకులు నేలటూరి మోహన్రావు, బొంతు రవితేజ, గూడెల్లి రమణ, కుమ్మరి నాగేంద్ర, మడకం ధర్మరాజు, పొట్ట సీత, నారం వెంకటలక్ష్మి, సోయం కళావతి, చిర్రి రామకృష్ణ, ఉండవెల్లి వెంకటలక్ష్మి, కుసుమ దుర్గమ్మ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శాశ్వత రాజధాని అమరావతి సాధనపై కూనవరం గ్రామంలో దీపాల కాంతులు

**ద్వాక్రా మహిళల సంబరాలు**



**కూనవరం ఏప్రిల్ 2( ప్రజా జ్యోతి )** కూనవరం, పోలవరం జిల్లా: గౌరవ ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు పోలవరం జిల్లా కూనవరం మండలం కూనవరం గ్రామంలో శాశ్వత రాజధాని అమరావతి సాధనపై డ్వాక్రా మహిళలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు కొవ్వొత్తులు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఆశీర్వాదంతో పాటు సీసీ శ్రీనివాసరావు, వివో నాగలక్ష్మి, సూరంజ్యోతి మరియు కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొనిదెల పవన్ కళ్యాణ్ గారు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి కృషి ఫలితంగా అమరావతి శాశ్వత రాజధానిగా చట్టబద్ధమైన తీర్పు రావడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, మహిళలు ఆనందోత్సాహాలతో దీపాలు వెలిగిస్తూ తమ మద్దతును తెలియజేశారు.

# ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు మరో నిండు ప్రాణం బలి.....!!

**ఆర్థిక సమస్యలతో మనోవేదన...!!**

**వాయిదాలు కట్టాలంటూ ఒత్తిడి...!!**

**ఇంటిగోడపై అప్పు ఉన్నట్టు రాతలు...!**

**బలైన గిరిజనుడు హనుమా ను ప్రభుత్వం ఆదుకోవాలి...!!**



**ఏ.కొండూరు:(ఏప్రిల్ 02,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధుల వేధింపులు తట్టుకోలేక ఇంటిపై తీసుకున్న రుణం చెల్లింపు విషయంలో గిరిజన వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం ఎ. కొండూరు మండలంలోని పెద్ద తండా గ్రామంలో చోటుచేసుకుంది. వ్యవసాయ కార్మికుడైన మృతుడు భూక్య హనుమ( 42) ప్రభుత్వం ఆదుకోవాలని, ఫైనాన్ని కంపెనీల ఆగడాల్లో అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తూ విలేకరుల సమావేశం మాట్లాడుతూ... సంఘం యన్టీఆర్ జిల్లా కమిటీ కార్యదర్శి కోట కళ్యాణ్, అధ్యక్షుడు వీ.నిగరాజూ,సహాయ కార్యదర్శి పానెం.ఆనందరావు యన్టీఆర్ జిల్లా ఏ.కోండూరు మండలం పెద్ద తండాకు చెందిన హనుమ నాలుగేళ్ల క్రితం ఒక ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వద్ద తన ఇంటిని తాకట్టు పెట్టి రూ.5 లక్షలు రుణంగా తీసుకున్నాడని,రుణం చెల్లింపు విషయంలో ఆలస్యం జరుగుతోందని చెప్పుతూ ఫైనాన్స్ కంపెనీకి చెందిన ఏజెంట్లు తరచూ హనుమ ఇంటికి వచ్చి ఒత్తిడి తెస్తూ, రుణం వెంటనే చెల్లించకపోతే ఇంటిని వేలం వేస్తామని, ఇంటిని ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ఈ తరహాలో మంగళవారం రాత్రి కూడా ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు హనుమ ఇంటికి వెళ్లి “రేపు ఉదయానికి ఇల్లు ఖాళీ చేయాలి, లేదంటే ఇంట్లో ఉన్న సామాన్లను బయటకు వేస్తాం” అంటూ బెదిరించినట్లు మృతుని భార్య భూక్య బుజ్జి, కుమారుడు మణికుమార్ సంఘం నాయకులు కు తెలిపారు.బుధవారం ఉదయం కూడా ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్ ఇంటికి వచ్చి ఇల్లు ఇంకా ఎందుకు ఖాళీ చేయలేదని హనుమపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన హనుమ తన మోటార్ సైకిల్‌పై ఊరి బయటకు వెళ్లి ఒక రైతుకు చెందిన షెడ్డులో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నిడనీ తెలిపారు ఇంటి నుంచి వెళ్లిన హనుమ ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో మృతుని బంధువులు వెతకగా, గ్రామం సమీపంలోని షెడ్డులో అతను ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు తెలిపారు ఆత్మహత్యకు కారణమైన ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుని హనుమా కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వం మృతుని అప్పులు రద్దు చేయాలని,వారు అన్నారు ఈకార్యక్రమంలో కేవిపియసచ జిల్లా అధ్యక్షుడు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ బందు తో పేదవాడికి సమాధి కడుతున్న కూటమి ప్రభుత్వం




**గోపవరం ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి న్యూస్)** కూటమి ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన మూడవ సంవత్సరంలోనే మూడుసార్లు ఆరోగ్యశ్రీ సేవలు బందు చేయడం కూటమి ప్రభుత్వం చేతకానితనం తక్షణమే 3000 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయకపోతే కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందేల, ఓబయ్య హెచ్చరిక .రాష్ట్రంలో కోటి యాభై లక్షల మంది పేద మధ్యతరగతి కుటుంబలకు ఆరాధ దైవమైన ఆరోగ్య శ్రీ సేవలు ఏప్రిల్ 1వ తేదీ నుండి నిలిపివేయడం తో ప్రవేట్ హాస్పిటల్ లకు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో రెండు సంవత్సరాలు కాకుండానే మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ఆసుపత్రి యాజమాన్యాలు మూడవసారి సమ్మెబాట పట్టడం చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి చేతకానితనమని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల ఓబయ్య ఘాటుగా హెచ్చరిక చేశారు గురువారం స్థానిక భగత్ సింగ్ నగర్ ఆ పార్టీ ఏరియా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేట్ ఆసుపత్రులకు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం 3000 కోట్ల బకాయిలు పడిందని రోజు రోజుకు పేరుకు పోతున్న బకాయిలతో ఆసుపత్రి మనుగడలను కష్టతరహా అవుతుంది అని కొన్ని నెలలుగా ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ కూటమి ప్రభుత్వం నిద్రమత్తులో ఉందని అన్నారు ప్రైవేటు ఆసుపత్రులు కూటమి ప్రభుత్వం భారాలు భరించలేక ఒకటవ తేదీ నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేసి సమ్మెలోకి వెళ్లడంతో పేద మధ్యతరగతి ప్రజలు ఉచిత వైద్య సేవలను అందుకోలేకపోయారన్నారు తక్షణమే ప్రవేట్ ఆసుపత్రి యాజమాన్యాలతో చర్చలు జరిపి మూడువేల కోట్ల నిధులు విడుదల చేసి పేద మధ్యతరగతి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు లక్షల కోట్లు అప్పులు చేస్తూ అమరావతి పోలవరం చుట్టూ తిరుగుతున్నారు తప్ప ఆరోగ్యశ్రీకి నిధులు కేటాయించినప్పటికీ వాటిని పక్కదారి పట్టించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారికి ఈ పద్ధతి వారికి తగదని అన్నారు వారు ప్రయాణించే ప్రత్యేకమైన విమానాలు హెలికాప్టర్లు విలాసాలు తగ్గించుకుంటే ఆ డబ్బు పేదవారి ఆరోగ్యశ్రీకి ఉపయోగపడుతుందని వారన్నారు అలాగే నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా విశాఖపట్నంలో సముద్ర తీరాన మూడు గంటల యోగ కోసం 300 కోట్లు ఖర్చు చేయడం వెనుక ఉన్న అంతరాయం ఏమిటని అలాగే యోగ ఖర్చు పేరుతో 300 కోట్లు ఎవరు జెబులు నింపుకోవడానికి ఖర్చు చేశారు అని వారన్నారు అవసరమైతే మరి అప్పులు చేసైనా సరే ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయాలని పేదవారి ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో రెండు మూడు తప్ప మిగతావి అమలు చేయలేదని వాటిలో ప్రధానమైనటువంటి 18 ఏళ్ల వయసు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున ఆడబిడ్డ నిధి ఇస్తామని నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగికి 3000 ఇస్తామని 50 సంవత్సరాలకే వృద్ధాప్య పింఛన్ ఇస్తామని సూపర్ సిక్స్ లో భాగమైన హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు తక్షణమే సూపర్ సిక్స్ హామీలతో పాటు ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయకపోతే ప్రజా ఆగ్రహానికి తప్పకుండా గురవుతారని వారు హెచ్చరిక చేశారు ఈ సమావేశంలో జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్ పార్టీ బద్వేలు ఏరియా కార్యదర్శులు కె బాబు, గంటా మహబూబ్ బాషా చంద్రపాల్, చంగల్ రాయుడు, నారాయణ పట్టణ నాయకులు, రంతు బాషా, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# వింత పేర్లతో విషం కక్కుతున్న జగన్మోహన్ రెడ్డి...!!







**భావితరాల అభివృద్ధికి కేంద్రంగా అమరావతి..!!**

**ఎమ్మెల్యే వసంత..!!**

**జి.కొండూరు:(ఏప్రిల్ 02,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గురువారం అమరావతి రాజధానిగా పార్లమెంటు ఉభయ సభల్లో ఆమోదంతో ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. ఈ శుభ సందర్భంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలో కూటమి కుటుంబ సభ్యులు గురువారం సాయంత్రం కాగడాలు చేతబూని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ....ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్టానికి స్థిరత్వం, సుస్థిరత ఉంటుందని, రాజధాని సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమరావతిని అభివృద్ధి చేసి ఏపీని ప్రధాన ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో అతి తక్కువ కాలంలోనే పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రజల ఉక్కు సంకల్పం, అమరావతి రైతుల త్యాగఫలం, సీఎం చంద్రబాబు గారి కృషి పట్టుదల, కూటమి ప్రభుత్వం కృషితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కలలు సాకారం అవుతున్నాయని అన్నారు. ప్రధాని మోడీ కి, సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. వింత పేర్లతో విషం కక్కుతున్న జగన్మోహన్ రెడ్డి అని,అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి ఉమ్మడి ఏపీని సాధించి హైదరాబాదును రాజధానిగా అభివృద్ధి చేసుకుంటే, 2014లో మళ్ళీ మరోసారి విడిపోయి నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారన్నారు. మళ్ళీ రాజధానిగా దార్శనికుడు సీఎం చంద్రబాబు సారథ్యంలో అమరావతిని అభివృద్ధి చేసుకుంటే, 2019లో ఒక్క అవకాశం అంటూ వచ్చిన జగన్మోహన్ రెడ్డి రాజధానిపై కుట్రలు చేశాడన్నారు. అలాగే అమరావతి మనందరికీ ఒక సెంటిమెంట్ అని, ఐదేళ్ల పాటు రాజధాని లేకుండా చేసిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ‘మావిగన్’ వంటి వింత పేర్లతో తన ద్వేషాన్ని చాటుకుంటున్నారన్నారు. అమరావతి పేరు వింటేనే జగన్ విషం కక్కుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందనన్నారు. 2019--24 మధ్య కాలంలో ఏపీ రాజధాని తీవ్ర అనిశ్చితిని చవిచూసిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అనాలోచిత నిర్ణయం తీసుకుంది. దీన్ని అప్పట్లో జగన్ ఇంట్లోనే తను తొలి సమావేశంలోనే వ్యతిరేకించానన్నారు. అమరావతిని రాజధానిగా అంగీకరిస్తున్నానని ప్రతిపక్ష హోదాలో చెప్పిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల వ్యవహారాన్ని తెర పైకి తెచ్చారు. అమరావతి పట్ల జగన్ మోహన్ రెడ్డి వైఖరి ఎప్పటికీ మారదని నిన్నటి మీడియా సమావేశంతో మరోసారి స్పష్టమైందన్నారు. అమరావతి రాజధాని బిల్లును కూడా వైసీపీ వ్యతిరేకించిందన్నారు. గ్రామాల్లో వైసీపీ నాయకులను దీనిపై ప్రజలు ప్రశ్నించాలన్నారు. విశాఖపట్నం, కర్నూలుకు పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చాయని అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధి నిరోధకుడు జగన్మోహన్ రెడ్డిని శాశ్వతంగా అధికారంలోకి రాకుండా చేయాలని పిలుపునిచ్చారు.భావితరాల అభివృద్ధికి కేంద్రం అమరావతి అని,ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రాజధానిది కీలకపాత్ర. ఇప్పుడు నిర్మించే అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందన్నారు.75 ఏళ్ల వయసులో 25 ఏళ్ల నవయువకునిగా శ్రమిస్తూ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని పునఃనిర్మిస్తున్నాడని అన్నారు. అమరావతిలో రూ.56వేల కోట్లతో అత్యంత ముఖ్యమైన 91 మౌలిక ప్రాజెక్టుల నిర్మాణం సాగుతోందన్నారు. కేంద్రం హడ్కో ద్వారా రూ.11వేల కోట్ల రుణం అందించిందన్నారు. ప్రపంచబ్యాంకు, ఏడీబీ, కేంద్రం కలిపి రూ.15వేల కోట్ల సాయం చేస్తున్నాయన్నారు. క్వాంటమ్ వ్యాలీతో అమరావతి కొత్త చరిత్రకు నాంది పలుకుతుందన్నారు. అమరావతి రాజధానితో ఎన్నో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందన్నారు. భావితరాల అభివృద్ధికి కేంద్రంగా అమరావతి మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల), తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పోతలింగేశ్వర స్వామి రథోత్సవం



**హోళగుంద, ఏప్రిల్ 2,ప్రజా జ్యోతి న్యూస్ -** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గురువారం శ్రీ పోతలింగేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రథోత్సవ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మూలవిరాట్‌కు ఉదయాన్నే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 10:20 రథంపై ఉత్సవ విగ్రహాలు ఉంచి హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు రథోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు.భక్తులు రథాన్ని గ్రామ పురవీధుల గుండా లాగి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక బసవన్న గుడి వరకు తీసుకెళ్లి, తిరిగి శ్రీ పోతలింగేశ్వర స్వామి దేవాలయానికి చేర్చారు. రథోత్సవం ముందు డోల్లులతో, కలశాలతో, భజనలతో పాటు వివిధ వేషధారణలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా నేడు లంక దహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామమంతా పండుగ వాతావరణంలో కళకళలాడుతోంది.

## శ్రీశ్రీశ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**పౌర్ణమి రాత్రి దొడియం గ్రామంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

**పరిసర గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు**

**భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసిన గ్రామ పెద్దలు**

**భక్తి శ్రద్ధల మధ్య కొనసాగిన పౌర్ణమి ప్రత్యేక పూజలు**




**ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలోని శ్రీ శివ చెన్నకేశవ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా రాత్రి ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ లు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పౌర్ణమి రోజు కావడంతో ఆలయానికి దొడియం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొని భక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేసి అన్నప్రసాదం పంపిణీ చేశారు.గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు అలాగే యువకుల సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పౌర్ణమి రాత్రి జరిగిన ఈ కార్యక్రమం భక్తి వాతావరణంలో ఘనంగా జరిగింది.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం హర్షనీయం

**- మండల కన్వీనర్ కాశీంవలి**



**నందవరం ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా పార్లమెంటులో అమరావతికి చట్టబద్ధత బిల్లును కల్పించి ఆమోదించడం హర్షనీయమని టిడిపి మండల కన్వీనర్ ఖాసీంవలి అన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల టిడిపి కార్యాలయం లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విజయం అమరావతి రైతులు, మహిళల త్యాగాల ప్రతీక అలాగే ఏపీ రాజధాని అమరావతి కోసం, అమరావతికి 33 వేలు ఎకరాల భూములను రైతులు త్యాగాలు చేసి, అనేక కష్టాలు భరించారన్నారు. అమరావతి రైతుల పోరాటమే ఈ విజయమన్నారు. అమరావతి రాజధానికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా కు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ లకు టిడిపి మండల కన్వీనర్ ఖాసీంవలి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లుకు రాజ్యసభ లో ఓటుతో ఘనంగా ఆమోదం తెలిపింది. ఈ చారిత్రాత్మక సందర్భంలో సభా నాయకత్వం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. లోక్ సభ మరియు రాజ్యసభ ఉభయ సభల ఆమోదంతో అమరావతికి తిరుగులేని చట్టబద్ధత లభించిందని, ఈపుణ్యకార్యానికి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు గురజాల రామకృష్ణారెడ్డి పేట ఉదయ్ కుమార్ గౌడ్, పేట సామెల్, నందవరం వడ్డీ గోపాల్, నందవరం రైమాన్, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




**కాకినాడ జిల్లా పిఠాపురం. (ప్రజా జ్యోతి)** అమరావతి బిల్లు లోక్‌సభ మరియు రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ చారిత్రాత్మక సందర్భంగా, ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పిఠాపురంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రజలతో ఎస్వీఎస్ఎన్ వర్మ కలిసి మిఠాయిలు పంచుకుంటూ, అమరావతి రాజధాని స్వప్నం సాకారం దిశగా ఇది గొప్ప ముందడుగని హర్షం వ్యక్తం చేసారూ.అమరావతి అభివృద్ధి ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు ఒక వెలుగు వెలిగే భవిష్యత్తు సిద్ధమవుతుందని నమ్మకంతో, ఈ విజయాన్ని ప్రజలందరికీ అంకితం చేశారన్నారు.

# పాతపట్నం కేంద్రంలో చారిత్రాత్మక అమరావతి బిల్లు ఆమోదంపై ఘన విజయోత్సవ ర్యాలీ





**ప్రజాజ్యోతిరిపోర్టర్ :-యం.నరేష్.** ఎమ్మెల్యే మామిడి గోవింద రావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, సంబరాలు కేక్ కటింగ్ నుండి దీపాల వెలుగుల వరకు -- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు. నియోజకవర్గం కేంద్ర కార్యాలయం నుండి స్థానిక కోర్టు కూడలి వరకు భారీ ర్యాలీ.స్వతంత్ర సమరయోధుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఎంజిఆర్ చారిత్రాత్మకమైన అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ శుభ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు నాయకత్వం వహించారు.నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభమయ్యాయి.అనంతరం కార్యాలయం నుండి కోర్టు కోడలు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, పార్టీ శ్రేణులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణాసంచా కాల్చి విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజలకు తీపి మిఠాయిలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.స్థానిక కోర్టు కూడలి వద్ద దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అమరావతి బిల్లు ఆమోదం యొక్క ప్రాముఖ్యతను వివరించినఎమ్మెల్యే .భవిష్యత్‌లో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి అమరావతి కీలక కేంద్రంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సాయంత్రం పార్టీ కార్యాలయాల వద్ద మరియు నియోజకవర్గంలోని ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించేందుకు పిలుపునిస్తూ ప్రజల్లో ఉత్సాహాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఐదు మండలాల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పులకేశిని తలపిస్తున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

- జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ ఆద్యంతం అవాస్తవాలే
- పారదర్శకంగా జరుగుతున్న అమరావతి పై అక్కసు తగదు
- అసెంబ్లీలో మాట్లాడే ధైర్యం లేక బయట అవాకులు చెవాకులు మాట్లాడటం సరికాదు
- జనసేన అధినేతపై వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు
- రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేయడమే వైకాపా ఉద్దేశ్యం
- మూడు ముక్కలు ఆడి రాష్ట్రాన్ని నాశనం చేసింది జగన్మోహన్ రెడ్డి
- అమరావతి పునర్నిర్మాణానికి కేంద్రం తగిన విధముగా సహకరిస్తోంది
- అమరావతి ప్రాధాన్యతను కేంద్రం గుర్తించింది
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి
- జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్




**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్ :** హింసించే రాజు 23 వ రాజు పులకేశిని మాజీ సీఎం ,వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి అని జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు.శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో గురువారం నాడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రెస్ మీట్ ఆద్యంతం అవాస్తవాలే అని ,పారదర్శకంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణం జరుగుతున్న అమరావతిపై ఆయన అక్కసు వెళ్లగక్కారన్నారు. భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం సరికాదని , తనకేమైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో ప్రశ్నించాల్సింది పోయి , అసెంబ్లీలో అడుగు పెట్టకుండా బయట అవాకులు చెవాకులు మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్రానికి రాజధాని అనేదే రాజ్యాంగంలో లేదనడం , తను మూడు రాజధానులు ఏర్పాటు చేశానడం , మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు లను కలిపి మావిగన్ పేరుతో ఏర్పాటు చేయవచ్చు కదా అని సలహా ఇవ్వడం హాస్యాస్పదం గా ఉందన్నారు.. ఈయన తీరు చూస్తుంటే మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నార న్నారు.పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్ మంత్రిగా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో మన పంచాయతీలను నిలిపే కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీ రాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన ఐదు అవార్డులు జగన్ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రెస్మీట్ పెట్టడానికే బెంగళూరు నుంచి తాడేపల్లి ప్యాలెస్ కు వచ్చేజగన్ , పవన్ కల్యాణ్ పై కామెంట్స్ చేయడం సిగ్గుచేటన్నారు.. కూటమి పాలనలో ప్రజలు సుభిక్షంగా సురక్షితంగా ఉన్నారని ,జగన్మోహన్ రెడ్డి ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు.వైసీపీ విధానం రాజధాని విషయంలో మొదటి నుంచి సరిగా లేదని , ఒక సిద్ధాంతం గానీ, స్పష్టత గానీ, విధానం గాని లేని పార్టీ అని విమర్శించారు. విధ్వంసం, అశాంతిని మాత్రమే వైకాపా పార్టీ బలంగా కోరుకుంటుంద న్నారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడి అయిదేళ్ల సెట్లు వేసుకొని అదే పాలన అని, బటన్లు నొక్కడమే సంస్కరణలు అని అనుకున్న వాడికి రాజధాని విషయంలో పెద్ద కలలు ఉండాలని అనుకోవడం భ్రమ అని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలలో ఒక స్థిరమైన అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పరచకుండా ఐదు కోట్ల ఆంధ్రులని మోసం చేశారన్నారు. అధికారం పోయాక ఇప్పుడు మూడు అభివృద్ధి రీజియన్లు, ప్లాన్ బి అంటూ మావిగన్ అనే కొత్త పాట పాడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం కూడా రాజధానిని విజయవాడ, గుంటూరు మధ్య ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి చేయాలని భావిస్తోందని, దీనికి తగిన ప్రణాళికతో ముందుకు వెళు తోందన్నారు. అమరావతి పునర్నిర్మాణానికి కేంద్ర తగిన విధంగా సహకరిస్తోందన్నారు.అమరావతి ప్రాధాన్యతనను కేంద్రం గుర్తించింది. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి పునర్నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయ న్నారు. రూ.50 వేల కోట్ల ప్రాజెక్టులకు గ్రౌండింగ్ చేశాం. బడ్జెట్ లో అమరావతికి తగని ప్రాధాన్యం ఇచ్చామన్నట్టు. అమరావతి పనులు వేగం పుంజుకోవడం జగన్ జీర్ణించుకో లేక ,లేనిపోని అవాకులు ,చవాకులు మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు, శ్రీకాకుళం నియోజకవర్గం సామానవ్యయకర్త కోరాడ సర్వేశ్వరరావు, జిల్లా నాయకులు వాడవలస సురేష్ కుమార్, మామిడి విష్ణు, ముంగి జగదీశ్, బొట్ట శంకర్ యాదవ్, మచ్చ బుచ్చిబాబు,చిరంజీవి ,జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి శాశ్వత రాజధానిగా ఆమోదంతో టిడిపి నాయకులు సంబరాలు



**గుంతకల్లు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధానిగా అమరావతి శాశ్వత రాజధానిగా ఆమోదం పొందడంతో గురువారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు, గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యం లో గుంతకల్లు పట్టణంలో టిడిపి నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడు తూ అమరావతి అనేది కేవలం ఒక రాజధాని కాదని అది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మ గౌరవం అని, ఒకే రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలి అన్న ప్రజల ఆకాంక్ష నేడు నెరవేరిం దని, రైతులు తమ భూములు ఇచ్చి నిర్మించిన ఈ మహా నగరాన్ని అభివృద్ధి చేయడం మనందరి బాధ్యత, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, కృషి వల్ల అమరావతి తిరిగి శాశ్వత రాజధానిగా నిలబ డింది. ఇది రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తుంది. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.యువతకు ఉద్యోగాలు, పెట్టు బడులు, మౌలిక సదుపాయా లు, అన్ని విధాలుగా అభి వృద్ధి అమరావతి ద్వారానే సాధ్యమవుతుందని అన్నా రు. 'జై అమరావతి -- జై ఆంధ్రప్రదేశ్' అంటూ మనమంతా ఈ అభివృద్ధి యాత్రలో భాగస్వాములు కావాలి" అని పిలుపుని చ్చారు. ఈ ర్యాలీలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా స్థాయి 'శాప్ లీగ్ 2026' ఘన ప్రారంభం

నీటి క్రీడల పోటీలను ప్రారంభించిన స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.




(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) ఏలూరు జిల్లాలో జిల్లా స్థాయి 'శాప్ లీగ్--2026' క్రీడా సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన కయాకింగ్, కానోయింగ్, రోయింగ్ మరియు డ్రాగన్ బోట్ వంటి నీటి క్రీడల పోటీలు, ఎంపికల కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి గురువారం ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి ప్రారంభించారు.

**క్రీడా ఆంధ్రప్రదేశే లక్ష్యం:**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా ఆంధ్రప్రదేశ్' గా మార్చాలనే గొప్ప సంకల్పంతో ఉందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు శాప్ ఆధ్వర్యంలో ప్రతి నెల క్రీడా సమావేశాలు నిర్వహిస్తున్నామని, తద్వారా క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన 'ట్రైబల్ హంట్' (గిరిజన క్రీడల వేట) కార్యక్రమం అత్యంత విజయవంతమైందని ఆమె గుర్తుచేశారు.

**నీటి క్రీడల ప్రోత్సాహం:**

జంగారెడ్డిగూడెంలో త్వరలో జరగనున్న 'నీటి క్రీడల మహోత్సవాన్ని' దృష్టిలో ఉంచుకుని ఈ ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరాలు: మే 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.

**ప్రభుత్వ సహకారం:**

వివిధ క్రీడల్లో రాణిస్తున్న క్రీడాకారులకు శాప్ మరియు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా విభాగం అధికారులు, కోచ్‌లు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమరావతికి చట్టబద్ధత ఎమ్మిగనూరులో ఘనంగా క్షేత్రస్థాయి వేడుకలు



**ఎమ్మిగనూరు ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంట్ వేదికగా చట్టబద్ధత లభించడం 5 కోట్ల ఆంధ్రుల కల నెరవేరిన చారిత్రాత్మక ఘట్టంగా ఎమ్మిగనూరులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాజధాని నిర్మాణం కోసం భూములు సమర్పించిన రైతుల మహా త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తూ ఈ విజయాన్ని ఊరూరా పండుగలా జరుపుకున్నారు.అమరావతిని కేంద్రంగా చేసుకుని రాష్ట్రంలోని 26 జిల్లాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతి గడపకు చేర్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆకాంక్షగా నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. బివి జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుంచి జాతీయ జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ మాచని సోమప్ప కూడలిలో బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, పార్లమెంటు సభ్యుడు బందే నవాజ్, రాష్ట్ర కుర్ణి కార్పొరేషన్ చైర్మన్ మిన్నప్ప, ఏఎంసీ చైర్మన్ కురువ మల్లయ్య, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, పీఏసీఎస్ అధ్యక్షులు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, జఖదీ కన్వీనర్లు, నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు..



**కంబదూరు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో కొండపై వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి హంపి పౌర్ణమి సందర్భంగా గురువారం ప్రత్యేక అలంకరణతో స్వామివారికి భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. గత 26 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం హంపి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అక్కడికి విచ్చేసిన భక్తులకు ప్రతి సంవత్సరం హంపి పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు నాయి బ్రాహ్మణుల సేవా సంఘం తరఫున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని వారు తెలిపారు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజదాని అమరావతి ని ఎన్నుకునందకు ఆంధ్ర ప్రదేశ్ పండుగ చెసుకుంటుంన్న ప్రజలు



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలో పండుగ చెసుకుంటుంనాప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిగా కేంద్రంలో ఉభయ సభలోను అనగా, లోక్ సభ, మరియు రాజ్యసభ లో ఆమోదముద్ర , పొందడం తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని నీ. అమరావతి ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు, భోధనం. బాల నాగన్న తెలిపారు. ఈ సందర్భంగా కోయిలకుంట్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట కొవ్వొత్తులతో, దీపాలు వెలిగించి తమ కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తపరుచారు డి వి యం సీ సభ్యులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పుల్లయ్య, మండల సర్వేలు మరియు వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాజధాని గా అమరావతిని పేరు నామకరణం చేయడం హర్షించ దగ్గా విషయమని కొనియాడారు

## ఇంగ్లీష్‌తో ముగిసిన పది పరీక్షలు

**చివరి రోజూ ఉత్కంఠ..ముగిసిన వెంటనే ఆనంద వెల్లువ**



**ఎటపాక, ఏప్రిల్ 02 (ప్రజాజ్యోతి):** ఈ సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు చివరి రోజూ ఉత్కంఠ మధ్య ముగిశాయి. సాధారణంగా తెలుగు పరీక్షతో ప్రారంభమై సోషల్ పరీక్షతో ముగిసే పరీక్షల షెడ్యూల్‌లో ఈసారి మార్పులు చోటుచేసుకోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. గత నెల 21న నిర్వహించాల్సిన ఇంగ్లీష్ పరీక్ష రంజన్ పండుగ కారణంగా వాయిదా పడి 22కి మారింది. దీంతో పరీక్షల క్రమంలో మార్పు చోటుచేసుకుని, చివరి రోజు సోషల్‌కు బదులుగా గురువారం ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించారు. చివరి రోజు ఇంగ్లీష్ పరీక్ష ఉండటంతో విద్యార్థుల్లో ఉత్కంఠ కనిపించింది.మండల పరిధిలోని కొత్తూరునారాయణపురం ఆశ్రమ పాఠశాల, గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. సీఎస్ శ్రీలక్ష్మి, ఎంఈఓ, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు రాజులు, డి.వి. సీతారాములు తదితరులు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఎటపాక సీఐ కన్నప్పరాజు పరీక్ష కేంద్రాల ను పరిశీలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ముగియగానే విద్యార్థుల్లో ఆనందం వెల్లువెత్తింది.

# అమరావతి బిల్లు ఆమోదం శుభపరిణామం

**- కూటమి పాలనలో శరవేగంగా జరుగుతున్న అమరావతి నిర్మాణ పనులు**

**- అమరావతి నిర్మాణం రాష్ట్రానికి గర్వకారణం**

**- ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ అనకాపల్లి విజయలక్ష్మీ ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ తమ్మినేని గీత ,పి. ఏ .సి .ఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి**

**ఆమదాలవలస ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్లనే రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు ఆమోదం లభించిందని ,ఇది ఆంధ్ర రాష్ట్రానికి ఒక శుభ పరిణామమని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి పొందూరు మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,మాజీ మున్సిపల్ ఛైర్మన్ తమ్మినేని గీత ,పి. ఏ .సి .ఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి,టిడిపి మహిళా జిల్లా అధ్యక్షురాలు మెట్ట సుజాత ,పొందూరు.నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక ,కిల్లి రాజ్యలక్ష్మీ అన్నారు. అమరావతి రాజధానిగా చట్టబద్దత కల్పించే బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునేలా అమరావతి నిర్మాణం జరుగుతోందని ,ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన అమరావతి నిర్మాణాన్ని అడ్డుకోలేర న్నారు. మూడు రాజధానుల పేరుతో గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని చిన్నాభినం చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గాడిలో తప్పిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారన్నారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి అత్యంత ముఖ్యమైనదని ,ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అమరావతి నిర్మాణం కి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అమరావతి రాజధానిగా లోక్ సభలో అన్ని పార్టీల ప్రతినిధులు ఆమోదం తెలపడం సంతోషకరమని తెలిపారు. కూటమి పాలనలో అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అమరావతి నిర్మాణం ఒక మైలురాయి అని కొనియాడారు. అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకారం అందిస్తుందని వైకాపా నేతలు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.



## చేనేత కార్మికులకు, పవర్ లూమ్ కార్మికులకు కూటమి ప్రభుత్వం నుంచి శుభవార్త.



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.**పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గొల్లప్రోలు టౌన్ టిడిపిఅధ్యక్షులు గుండ్ర సుబ్బారావు గొల్లప్రోలు చేనేత సొసైటీలో చేనేత కార్మికులకు, పవర్ రూమ్ 500 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకము అమలు అవగాహన సదస్సు గ్రామ సభలో పాల్గొన్నారు. గొల్లప్రోలు టౌన్ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఇకపై నేతలకు హ్యాండ్లూమ్స్ నెలకు 200యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అమల్లోకి తెస్తున్న దీనివల్ల హ్యాండ్లూమ్స్ వినియోగించే చేనేత కార్మికులకు నెలకు సగుతున్న రూ 720 ఏడాదికి దాదాపు రూ 8. 640 వరకు పొదుపు చేసుకునే అవకాశం ఉంటుందని .అదేవిధంగా పవర్లూమ్ నిర్వాహకులు ఒక్కొక్కరికి నెలకు రూ 1. ఏడాదికి దాదాపు రూ ఎవరే 21 .6000 వర్కు ఆర్థిక ఉపశమనం కలుగుతుందని. 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకం అమల్లోకి వస్తుందని ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 93.000 చేనేత చేనేత మగ్గాల కార్మికులకు 11.458 పవర్లూమ్ యూనిట్లకు ప్రయోజనం కలుగుతుందని ఈ ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం ఏటా సుమారు150 కోట్లు భరించేందుకు సిద్ధంగా ఉంది ఈ ఉచిత విద్యుత్తు కేవలం రాయితీ మాత్రమే కాదు నేతన్నలకు చేనేత వృత్తిపై మీకున్న నమ్మకాన్నిహించే ఆసరాగా ఉండాలని కూటమి నాయకులు గుండ్ర సుబ్బారావు జనసేన పద్మశాలి చేనేత డైరెక్టర్ సూరిశెట్టి జయకృష్ణ గొల్లప్రోలు జనసేన టౌన్ అధ్యక్షులు మామిడాల సూరిబాబు , కడారి తమ్మయ్య నాయుడు, బిజెపి టౌన్ అధ్యక్షులు చిట్టా మధు చేనేత సొసైటీ అధ్యక్షులు మరియు వికలాంగుల హక్కుల పరిరక్షణ సేవ సమితి అధ్యక్షులుఉలవశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులును నియమిస్తూ ఉత్తర్వులు జారీ



**తాళ్లపూడి, ఏప్రియల్2, ప్రజాజ్యోతి న్యూస్** గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఏప్రియల్ 2 వ తేదీతో పదవీకాలం ముగియడంతో తాళ్లపూడి మండలం లో పరిధిలో ఉన్న తాళ్లపూడి, తిరుగుడుమెట్ట గ్రామాలకు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య ను అన్నదేవరపేట, పోచవరం, తాళ్లపూడి గ్రామాలకు ఎంపీడీవో ఎస్ వేణుగోపాల్ రెడ్డి ను, మలకపల్లి, పెద్దేవం, ప్రక్కిలంక గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో కె ఎస్ వి వీరన్న ను, బల్లిపాడు ,గజ్జరం , తాడిపూడి, గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి జి రుచితను గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులను జారీ చేశారు పంచాయతీ ఎన్నికలు జరిగి నూతన సర్పంచ్ లు వచ్చేవరకు ఈ స్పెషల్ ఆఫీసర్ ల పర్యవేక్షణలో పంచాయతీల పరిపాలన సాగనుంది

# సర్వేలో పారదర్శకతకు కలెక్టర్ దృష్టి

**రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**బాపట్ల ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతులకు ఇబ్బందులు లేకుండా భూ రీ సర్వే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ అధికారులకు ఆదేశించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేమూరు మండలం బలిజేపల్లి గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేసి, రీ సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామంలోని భూముల సర్వే స్థితిగతులపై వీఆర్వోలను ప్రశ్నించి వివరాలు సేకరించారు.రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, కొత్త పట్టాదారు పాస్‌బుక్లు అందాయా, అందులో వివరాలు సరైనవా, భూమి విస్తీర్ణంలో మార్పులు ఉన్నాయా వంటి అంశాలను తెలుసుకున్నారు. అలాగే సర్వే ప్రక్రియలో ఎవరైనా డబ్బులు వసూలు చేశారా అని విచారించారు.రైతులు స్పందిస్తూ రీ సర్వే వల్ల తమ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు మ్యాప్‌తో సహా స్పష్టంగా లభించాయని తెలిపారు.



ఎలాంటి అవకతవకలు జరగలేదని, ఎవరికి డబ్బులు ఇవ్వలేదని పేర్కొన్నారు. తాగునీరు, సాగునీటి సమస్యలు లేవని వివరించారు.ఆధార్ కార్డు లేని వృద్ధ మహిళకు వెంటనే నమోదు చేయాలని కలెక్టర్ డిజిటల్ అసిస్టెంట్‌ను ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీఓ బి. శ్రీదేవి, తహశీల్దార్ బి. సుశీల, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

**గవర్నర్‌కు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు మంత్రి నిమ్మల రామానాయుడు**



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ గారు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రధాన గేటు వద్ద పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు ఉన్నతాధికారులు గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా, ఘనంగా స్వాగతం పలికారు.

క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

**గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు ఎమ్మెల్యే, మంత్రితో కలిసి ప్రాజెక్టులోని కీలక నిర్మాణాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రధానంగా:**

స్పిల్‌వే మరియు కాఫర్‌డ్యామ్ పనులు.

రేడియల్ గేట్ల అమరిక మరియు కాల్వల తవ్వకం పురోగతి.

ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత మరియు సాంకేతిక అంశాలు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. పనుల వేగంతో పాటు నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టును పూర్తి చేయడం రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు.

**పోలవరం ప్రాజెక్టు - ఆంధ్రప్రదేశ్ జీవనాడి:**

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించారు:"పోలవరం ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, అనేక జిల్లాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి, వరద నియంత్రణలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది."

**కూటమి ప్రభుత్వం కట్టుబాటు:**

ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం.

**పునరావాసం:**

నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం చేసేలా పునరావాస పనులను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం.

**గవర్నర్ సంతృప్తి - అధికారులకు దిశానిర్దేశం**

ప్రాజెక్టు పనుల పురోగతిపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు, ఇంజనీర్లు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలిచే ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, బీజేపీ నాయకులు కరిబెండి నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ పారెపల్లి రామారావు, ఇతర అధికారులు మరియు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వశిష్ట కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్

**గుంతకల్లు ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలోని ఉరవకొండ రోడ్ లో గల శ్రీ వివేకానంద ఇనిస్ట్యూట్ సైన్స్ కళాశాలలో ఏప్రిల్ 6 నుండి 23 వరకు పదో తరగతి పరీక్షలు రాసిన పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థుని, విద్యార్థులకు వశిష్ట కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో సిఈఈపి పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, శ్రీ వివేకానంద ఇనిస్ట్యూట్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ ఓంకారప్ప తెలిపారు.



## పొట్టిపాటి వారి పెళ్లిలో రాజకీయ నాయకులు



**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 2** గురువారం రాత్రి గోసల కళ్యాణ మండపంలో పిసిసి నెంబర్ , కమలాపురం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ పొట్టి పార్టీ చంద్రశేఖర్ రెడ్డి శారదమ్మ దంపతుల కుమారుడు అర్జున్ రెడ్డి వివాహానికి ప్రాముఖ్య రాజకీయ నాయకుడు హాజరై వారిని దీవించారు. కమలాపురం నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే గుండ్లూరు వీర శివారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుత్తా నరసింహారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రామనపల్లె మాజీ సర్పంచ్ రమణ శ్రీలక్ష్మి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి ఇతర ప్రాముఖ్య రాజకీయ నాయకులు, హాజరై నూతన వధూవరులను దీవించారు

## ఫైల్ నెంబర్ 1 ఫోటో రైట్ అప్. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు.

**అమరావతి చట్టబద్ధత హర్షనీయం.**

**సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు శర్మ.**



**ముత్తుకూరు ,ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షనీయమని బ్రహ్మ దేవి సాగునీటి సంఘం అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రావు శర్మ అన్నారు. గురువారం రాత్రి లింగాయపాలెం సెంటర్ వద్ద కొవ్వొత్తుల కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. పెద్ద ఎత్తున తెలుగు యువత కార్యకర్తలు మహిళలు హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సాగునీటి సంఘం అధ్యక్షుడు మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట అడగా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని రాజధానిగా చేస్తూ చేస్తున్న కృషి ప్రశంసనీయమ న్నారు. భవిష్యత్ తరాలకు రాజధాని ఏర్పడడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అమరావతి రాజధాని నిర్ణయానికి పాతపట్నం ఏపీ మోడల్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం లోని ఏపీ మోడల్ స్కూల్‌లో అమరావతి రాజధాని అంశంపై ప్రత్యేక కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి. రత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రసాదరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రసంగాలు, చర్చల ద్వారా అమరావతి ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచగా, ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం అందిస్తూ కార్యక్రమాన్ని చైతన్యవంతంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్సవ వాతావరణం నెలకొని, అందరూ ఆనందంతో పాల్గొన్నారు. విద్యార్థుల్లో రాష్ట్ర చరిత్ర, పరిపాలనపై అవగాహన పెంపొందించేలా కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ఒక చారిత్రక నిర్ణయంగా నిలిచిందని, ఇది రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలకు ప్రతిబింబమని వివరించారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధానిగా స్థిరపడడం ఒక పండుగ వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి తన స్వంత రాజధాని అయిన అమరావతి అభివృద్ధి దిశగా ముందుకు సాగడం ప్రతి ఆంధ్రప్రదేశ్ పౌరునికి గర్వకారణమని తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా పరిపాలనలో స్పష్టత, అభివృద్ధిలో వేగం, ప్రజల్లో నమ్మకం పెరుగుతాయని తెలిపారు. భవిష్యత్తులో అమరావతి సమగ్ర అభివృద్ధికి కేంద్రబిందువుగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## అమరావతి చట్టబద్ధతకు బాపట్లలో ఆనందోత్సవాలు

**ఆర్డీఓ గ్లోరియా కార్యాలయంలో ఘనంగా సంబరాలు**



**బాపట్ల ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించిన చారిత్రాత్మక సందర్భంగా బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా తన కార్యాలయం లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని రంగురంగుల బెలూన్లతో అలంకరించి, ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేసి సిబ్బందితో కలిసి సంబరాలను పంచుకున్నారు.అమరావతి రాజధాని స్థిరీకరణతో రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశా నిర్దేశం ఏర్పడిందని ఆర్డీఓ గ్లోరియా పేర్కొన్నారు. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశయాలకు ప్రతిబింబమని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు మరింత బలోపేతం కావడానికి ఈ నిర్ణయం కీలక మలుపుగా నిలుస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. కార్యాలయ సిబ్బందికి స్వయంగా కేక్ తినిపిస్తూ ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది కూడా అమరావతి మా గర్వం అంటూ హర్షధ్వానాలు వ్యక్తం చేశారు. ఒక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు కొనసాగాయి.అధికారులు, సిబ్బంది సమష్టిగా పాల్గొని రాష్ట్ర రాజధాని చట్టబద్ధతను స్వాగతిస్తూ తమ ఐక్యతను చాటారు. బాపట్లలో ప్రభుత్వ కార్యాలయ స్థాయిలో జరిగిన ఈ సంబరాలు ప్రజల్లోనూ ఆనందాన్ని రెట్టింపు చేశాయి.ఈ వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, రాష్ట్ర అభివృద్ధిపై విశ్వాసాన్ని ప్రతిబింబించే ఘట్టంగా నిలిచాయి. అమరావతి కేంద్రంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందనే నమ్మకంతో బాపట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజాపాలన గ్రామసభ కీలకం

**ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రజలు అధికారులకు సహకరించాలి**

**శాంతి భద్రతల విషయంలో ప్రజల సహకారం అవసరం**

**పానగల్ ఎస్సై కురుమయ్య ప్ర**




**వనపర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలనలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామసభలు పానగల్ మండల పరిధిలోని బుసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభను ఉద్దేశిస్తూ పానగల్ ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వానికి ప్రభుత్వ సంక్షేమానికి సంక్షేమం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు అనుక్షణం నిరంతరం మండలంలో ప్రజలను చైతన్యం చేస్తున్నామని ఎక్కడ కూడా శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీసులు మీకోసం మేము ఉన్నాం ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరిగిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గ్రామసభలతోపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. రాజకీయ నాయకులు యువత మహిళలు అందరు కూడా పోలీసులకు గ్రామాలలో పట్టణాలలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి మన బాధ్యతగా ప్రతి ఒక్కరు పని చేయాలని రాజకీయాలకు వ్యతిరేకంగా పని చేయకుండా ఆరోపణలు చేయకుండా శాంతియుతంగా నిర్భయంగా పనిచేయాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుసిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ప్రసంగం ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండలంలోని అందరు అధికారులు బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గ్రామ సభ గ్రామ అభివృద్ధి నా ఎజెండా**

**సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య**




**సైదాపూర్ :** సైదాపూర్ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గురువారం రోజున గ్రామ సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభ ను నిర్వహించారు సర్పంచ్ రాయి చెట్టి చంద్రయ్య మాట్లాడుతూ వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో నూతనంగా 27 కొత్త రేషన్ కార్డులు వచ్చాయి అని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి అయ్యేలా చూస్తాము అని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి వితంతు పింఛన్ వికలాంగుల పింఛన్ వృద్ధాప్య పింఛన్ అందేలా చూస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పదవ తరగతి పిల్లలతో పాటు 11వ తరగతి 12వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది అని విద్యార్థులకు టిఫిన్ కూడా పెట్టడం జరుగుతుంది అని తెలిపారు గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాను అని ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఒకటి 5 కోట్ల కుటుంబాలకు ఐదు లక్షల జీవిత బీమా ఇవ్వడం జరుగుతుంది అని ఈ యొక్క పథకం ఉద్దేశం వ్యవసాయ భూమి లేకపోయినా ఇంటి యజమాని చనిపోయినప్పుడు ఐదు లక్షల జీవితం భీమ వర్తిస్తుంది అని వ్యవసాయ భూమి ఉన్న వారికి కూడా ఈ యొక్క పథకం వర్తిస్తుంది అని సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య తెలిపారు స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం తిరుపతి మాట్లాడుతూ మహిళ సంఘాలు 20 గ్రూపులు కోటి 16 లక్షల 64 వేల రూపాయలు వడ్డీ లేని రుణం ద్వారా తీసుకున్న 15 గ్రూపులకు 6, లక్షల 11,000 వేల రూపాయలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రాయిచెట్టి చంద్రయ్య, ఉప సర్పంచ్ సులోచన, స్పెషల్ ఆఫీసర్ ఏపీఎం తిరుపతి, కార్యదర్శి కొండల్ రెడ్డి,వార్డు నెంబర్లు వేముల సుమలత, బత్తుల మోహన్, బత్తుల స్రవంతి, ఎర్రల శంకర్, గుర్రం కుమారస్వామి, దయ్యాల శ్రీనివాస్, చంద్రమౌళి,ఏ ఎన్ ఎం,స్వర్ణలత, ఆశ వర్కర్ ఎర్రల శ్యామల, అంగన్వాడీ టీచర్ అమరావతి,స్కూల్ టీచర్ విష్ణు, ఎలక్ట్రిసిటీ లైన్మెన్ శ్రీకాంత్, మహిళా సంఘం అధ్యక్షురాలు భాష వేణి లీల, రాయిశెట్టి రజిత, వి ఓ ఏ రజిత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సామాన్యుడి ముంగిటకే సర్కారు పాలన

**కొడవటూరు గ్రామ సభలో సరికొత్త అధ్యాయం**



**బచ్చన్నపెట్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడవటూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ ప్రజా పాలనకు ఒక నిలువుటద్దంగా నిలిచింది. సర్పంచ్ నీల కవిత మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు నేరుగా ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను విన్నారు. గతంలో ఏవైనా పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు రావడం శుభపరిణామమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, ప్రతి అర్హ కుటుంబానికి పారదర్శకంగా అందడమే ఈ 99 రోజుల లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టమైంది.?ముఖ్యంగా గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్య, వైద్యం మరియు వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఈ ప్రణాళిక ఒక వేదికగా మారింది. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పాలనలో వేగం పెరిగిందని, దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఉప సర్పంచ్ గంగం దయాకర్ రెడ్డి మరియు ఇతర వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సమన్వయంతో సాగిన ఈ సభ, కొడవటూరు గ్రామ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని వెనువెంటనే పరిష్కరించే ఈ విధానం నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మామిడాల సూరిబాబు..



**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు బసా వారి పెళ్లి సందడిలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు సందడి అంబరాలంటే విధంగా.జరిగిన బసా వారి పెళ్లి సందడి.. గొల్లప్రోలు లో జనసేన పార్టీ నాయకులు బసా వారి పెళ్లి ఘనంగా జరిగింది. బసా వారి పెళ్లి సందడి లో పాల్గొన్న సీనియర్ నాయకులు జనసేన పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు. గొల్లప్రోలు లో సత్య కృష్ణ కళ్యాణ మండపం లో నవ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం మామిడాల సూరిబాబు మాట్లాడుతూ దంపతులు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని వారి దాంపత్య జీవితం, సుఖశాంతులు, ఆయురా రోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు అన్నారు. పెళ్లి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, తలారి శ్రీనివాస్, బలిరెడ్డి గంగబాబు, మొగలి వీరబాబు ,తలారి శ్రీనివాసు, మొగిలి రాజా ,దండు వీరబాబు ,పేకెటి సుబ్బు , బుడంకాయల దొరబాబు, అక్కిరెడ్డి శ్రీను, నేమాల రమేష్, వినుకొండ అమ్మాజీ తదితరులు మల రమేష్, తదితర జనసేన పార్టీ నాయకులు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## అమరావతిని ఆంధ్ర ప్రదేశ్ ఏకైక రాజదాని చేసినందుకు ప్రజల్లో పండుగ వాతవరణం నెలకొంది




**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది (జ.మదుసుదన్ రెడ్డి )** అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పార్లమెంట్ మరియు రాజ్యసభలో ఆమోదిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన కార్యాలయంలో గురువారం సాయంత్రం దీపోత్సవం నిర్వహించారు.ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. జనసేన కార్యకర్తలు, అమరావతి మద్దతుదారులు తరలివచ్చి దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ న్యాయానికి దక్కిన విజయం ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి నేడు పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక ఘట్టం. ఇది రాజధాని రైతుల పోరాటానికి, మద్దతు గా నిలిచిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పట్టుదలకు దక్కిన విజయం. అని కొనియాడారు.అమరావతి రాజధానిగా స్థిరీకరించబడటం వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయి,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం, రాజధాని విషయంలో మొదటి నుండి స్పష్టమైన వైఖరితో ఉన్న పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏపీ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని అమరావతికి మద్దతుగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సజ్జల నాగేంద్ర, ముత్తలూరు హరి, జనసేన తాలూకా ఎస్సీ సెల్ నాయకులు డాలు రత్నమయ్య, అంబటి వీర నారాయణరెడ్డి, కొట్టం లక్ష్మీనరసింహ,డాలు మధు పార్థసారధి రెడ్డి తదితర జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ పథకాలు దేశానికే రోల్ మోడల్

**వేములవాడ :** ప్రజా ప్రభుత్వం అందరికి అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించగా, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో గ్రామ సభ,వేములవాడ పట్టణంలోని 25 వార్డులో వార్డు సభ లు నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. వ్యవసాయ యాంత్రీకరణ కింద పలు యంత్రాలను ప్రారంభించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు. చెక్కపల్లి గ్రామం, వేములవాడ పట్టణంలోని 25 వార్డులో ఆరు గ్యారంటీల అమలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందుతున్న వారు తమకు జరుగుతున్న మేలు వివరించారు. వివిధ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను తమ పిల్లల ఉన్నత చదువులకు, పొదుపు వైపు మళ్లిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామని వివరించారు. రూ.14,600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల సన్న బియ్యం పంపిణీ చేసి సంవత్సరం అయిన సందర్భంగా అసెంబ్లీ లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు సన్నం బియ్యంతో భోజనం చేశారని గుర్తు చేశారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రకియ అని ప్రకటించారు. ఎప్పుడు దరఖాస్తు చేసుకున్న నూతన రేషన్ కార్డు,కార్డులో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు లేదు.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. చెక్కపల్లి - వట్టెంల రోడ్డు నిర్మాణానికి అదనంగా నిధులు మంజూరు చేసి పనులు త్వరలోనే ప్రారంభం చేస్తామని వెల్లడించారు. రూ. 6 కోట్లతో భీమేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేశామని వివరించారు.

## అమరావతి బిల్లు ఆమోదం పై బాణం లో కొవ్వులతో ఆనందోత్సవాలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం పై పొందూరు మండలం బాణం గ్రామంలో ఆనందోత్సవాల వెల్లువెత్తాయి. ఈ మేరకు మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు నాయకులు కార్యకర్తలతో కలిసి బిల్లు ఆమోదం పై.హర్షం. వ్యక్తం చేస్తూ క్రొవ్వుత్తులను వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరావతి రాజధాని స్థిరీకరణ తో రాష్ట్ర అభివృద్ధికి కొత్త అధ్యయనం మొదలైందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కు ,వలస నివారణకు ,పారిశ్రామికంగా బలపరించేందుకు రాజధాని నిర్మాణం అత్యంత కీలకమన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈ బిల్లు నిరూపించిందన్నారు. తెలుగు ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో. ఏ.సి.ఎస్ డైరెక్టర్ కింజరాపు రమణ కాలేపు శ్రీనివాస రావు ( కేవీఆర్ ) ,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శాశ్వత రాజదానిగా ఎర్పడినందుకు విజయెత్సవం వేడుకలు



**బనగానపల్లె ఎప్రిల్ = 02 ప్రజా జ్యోతి ప్రతినిది** బనగానపల్లె పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందిన సందర్భంగా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు శ్రీ బీసీ రామనాథ్ రెడ్డి పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అమరావతి రాజధానికి మద్దతుగా దీపాల వెలుగులు



**పోరుమామిళ్ల అర్బన్ ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** అమరావతికి పట్టిన గ్రహణం వీడింది. ప్రజా రాజధానికి పార్లమెంట్ ద్వారా చట్టబద్ధత వచ్చింది.ఈ ఆనంద సమయాన ఉభయ సభల్లో ఇందుకు సహకరించిన పార్టీలకు, నేతలకు, భారతదేశప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈరోజు సాయంత్రం కమ్మవారిపల్లి టీడీపీ పార్టీ ఆఫీస్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు దీపాలు వెలిగించి 'మన రాజధాని అమరావతి'కి దీపహారతులు పట్టారు

## "అమరావతి ఏకైక రాజధాని కూనవరం మండలంలో సంబరాలు, ఆంధ్రుల ఆత్మగౌరవ విజయమని నేతల హర్షం





**"కూనవరం, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి)** అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా గుర్తిస్తూ చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడం పట్ల కూనవరం మండల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందని, ఇది ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొవ్వొత్తులతో ప్రదర్శనలు చేపట్టి "మన రాజధాని అమరావతి" అంటూ నినాదాలతో ప్రాంతం మార్మోగింది.

**కృతజ్ఞతల వెల్లువ:**

అమరావతి బిల్లుకు మద్దతు తెలిపిన గౌరవ ప్రధానమంత్రి, కేంద్ర హోం మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి కూటమి నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**అజేయంగా అమరావతి:**

ఇకపై అమరావతి అజేయంగా రాజధానిగా కొనసాగుతుందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది బలమైన పునాది అవుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

**సంబరాల్లో ప్రజల భాగస్వామ్యం:**

గ్రామాల్లో మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కొవ్వొత్తులు వెలిగించారు. పండగ వాతావరణంలో ఈ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షులు చేలికాని ఉమామహేశ్వరరావు, యూనిట్ ఇన్చార్జి చెలికాని వెంకటలక్ష్మి తదితర కూటమి నాయకులు, మహిళలు, గ్రామీణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు నిర్వహించబడింది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,